# నీలగిరి వార్త

neelagirivartha@gmail.com

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

మన కోసం మన వార్త

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 19 మంగళవారం మే 2026 సంపుటి : 15 సంచిక :361 పేజీలు 12 వెల : 5/-


## ధాన్యం కొనుగోళ్లలో తీవ్రనిర్లక్ష్యం

● మండిపడ్డ ఎమ్మెల్యే సబితా రెడ్డి

వికారాబాద్,మే18నీలగిరి వార్త



ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబిత ఇంద్రా రెడ్డి అన్నారు.

...మిగతా 2 లో...

# దేవరకొండలో ఘనంగా 'ఫిట్ యాక్టివ్ తెలంగాణ' యోగా, 2ఖ రన్








ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ)లో భాగంగా నిర్వహణ

ఖిల్లా పార్క్ నుండి

అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన రన్

హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్, అధికారులు, స్పోర్ట్స్ అసోసియేషన్ యువత

దేవరకొండ నీలగిరి వార్త

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో సోమవారం ఫిట్ ఆక్టివ్ తెలంగాణ ప్రోగ్రాం లో భాగంగా యోగ 2ఖ రన్ దేవరకొండ మునిసిపల్ మండల పరిధిలో నిర్వహించడం జరిగింది. దేవరకొండ ఖిల్లా పార్కు నుండి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు 2ఖ రన్ నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్, మునిసిపల్ , మండల పరిధిలోని వివిధ అధికారులు యూత్ పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేష్, ఎంపీడీవో ఎస్ డి డానియల్, ఎంఈఓ మాతృనాయక్, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్విటి, మున్సిపల్ ఇన్వాల్వెంట్ ఆఫీసర్ శక్రు నాయక్ ,నీల రవి ,ఫారెస్ట్ అధికారులు, అంగన్వాడి సిబ్బంది, మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, క్రీడాకారులు, కళాకారులు, నియోజకవర్గ ప్రజలు ,ప్రతి ఒక్కరి కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. దేవరకొండ నియోజకవర్గం లో ఇండోర్ అవుట్ డోర్ స్టేడియాలు త్వరలో అందుబాటులోకి వస్తే క్రీడాకారుల భవిష్యత్తు బాగుంటుంది.

## కేరళంలోనూ మహిళలకు ఉచిత బస్సు

● సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక విభాగం

● ఆశావర్కర్ల గౌరవ వేతనం 3వేలకు పెంపు

● కేరళం సిఎం సతీశన్ కీలక నిర్ణయాలు

తిరువనంతపురం,మే18నీలగిరి వార్త

కేరళలోనూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. కేరళం ముఖ్యమంత్రిగా సోమవారంనాడు ప్రమాణస్వీకారం చేసిన వీడి సతీశన్ తొలి క్యాబినెట్ సమావేశంలోనే కీలక సంక్షేమ, పాలనా సంబంధిత నిర్ణయాలను ప్రకటించారు. జూన్ 15వ తేదీ నుంచి మహిళలకు కేఎస్ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్టు ప్రకటించారు. ఉద్యోగాలు చేసే మహిళలు, విద్యార్థినులు, రోజువారీ ప్రయాణికులపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయనున్నట్టు కూడా ప్రకటించారు.

...మిగతా 2 లో...




## ప్రమాదాల సమయంలో కీలకం

# 'గోల్డెన్ అవర్'

హైదరాబాద్,మే18(నీలగిరి వార్త


ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం, వీలైనంత వరకూ ఆస్తులకు నష్టం కలగకుండా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రపంచస్థాయి సాంకేతికతతో విపత్తు రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్‌లలో భాగంగా, హైదరాబాద్‌లోని నె÷-లకెస్ రోడ్ హెచ్ఎండీఏ గ్రౌండ్స్ వద్ద సోమవారం నిర్వహించిన మాక్ డ్రిల్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు.

...మిగతా 2 లో...

'మన దేశం గురించి తెలియకనే ఆ విమర్శలు'.. డచ్ ప్రధానికి భారత్

## గట్టి కౌంటర్

● భారత సామాజిక వ్యవస్థ, చరిత్రను వివరిస్తూ విదేశాంగ శాఖ కౌంటర్ వర్ధిల్లుతున్నాయని స్పష్టం



భారత్‌లో పత్రికా స్వేచ్ఛ, మైనారిటీల హక్కులపై డచ్ ప్రధానమంత్రి రోబ్ జెట్టన్ చేసిన వ్యాఖ్యలను విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. మన దేశ సామాజిక, ప్రజాస్వామ్య వ్యవస్థపై కనీస అవగాహన, తగిన సమాచారం లేకపోవడం వల్లే ఇలాంటి విమర్శలు చేశారని తిప్పికొట్టింది.




## ఈపీసెట్ 2026 లో ఎంజేపి విద్యార్థుల హవా

● 516 ర్యాంక్ సాధించిన హర్షిణి

● అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో ఐదువేల లోపు ర్యాంకులు

● ఇంజనీరింగ్ లో 10వేల లోపు ర్యాంకులు


● విద్యార్థులకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం అభినందన

## రోడ్లపై నమాజ్ చేస్తామంటే కుదరదు

● ముస్లింలకు సిఎం యోగీ ఆదిత్యానాథ్ హెచ్చరిక

లక్నో మే18నీలగిరి వార్త

: ఇకపై రోడ్లపై నమాజ్ చేయడం ఉదరదని యూపి ప్రభుత్వం హెచ్చరించింది. రోడ్లపై నమాజ్ చేసే ముస్లింలకు ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక హెచ్చరికలు చేశారు. రోడ్లపై నమాజ్ చేయకుండా సంయమనం పాటించాలని, చట్టం అందరికీ సమానమేని అన్నారు. లఖ్‌నవూలో సోమవారంనాడు జరిగిన ఒక కార్యక్రమంలో పేర్కొన్నారు. 'రోడ్లున్నవి ప్రజల రాకపోకల కోసం. వారికి అసౌకర్యం కలిగిస్తే ఊరుకోం. ముస్లింలు జనాభాను నియంత్రించుకోవాలి' అని అన్నారు.



## 'ప్రజావాణి'కి 269 దరఖాస్తులు

అర్జీలు స్వీకరించిన కలెక్టర్ చిత్రా మిశ్రా కలెక్టర్

కరీంనగర్ మే 18నీలగిరి వార్త



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 187 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కరీంనగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలో నిర్వహించిన ప్రజావాణిలో 56 దరఖాస్తులు, హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ పరిధిలో నిర్వహించిన ప్రజావాణిలో 26 దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా జిల్లాలో 269 దరఖాస్తులు సమర్పించారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా

● క్రీడా,యువజన వారోత్సవాలు ప్రారంభం

హైదరాబాద్,మే18నీలగిరి వార్త

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా క్రీడా,యువజన వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఇందులో మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, ఏపీ జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవి తదితరులు పాల్గొన్నరు. ఎల్బీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్ లో జరిగిన జుంబా కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 18 నుండి 23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా యువజన మరియు క్రీడా వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. 5 కిలోమీటర్ల వాకథాన్ ను జెండా ఊపి మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, ఏపీ జితేందర్ రెడ్డి, శివసేన రెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి, సోనీ బాలాదేవి ప్రారంభించారు.

# కేరళం సిఎంగా సతీశన్ పమాణం

మొదటిపేజీ తరువాయి

**తిరువనంతపురం,మే18నీలగిరి వార్త:** కేరళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీడీ సతీశన్ కేరళం రాష్ట్ర కొత్త ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం గవర్నర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. కాగా, మొత్తం 20 మందితో మంత్రి వర్గం ఏర్పాటు అయింది. సతీశన్ ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా.. 20 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 20 మందిలో 14 మంది తొలిసారిగా బాధ్యతలు చేపట్టినవారే కావడం గమనార్హం. సామాజిక, ప్రాంతీయ, మిత్రపక్షాల సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ అధిష్ఠానం మంత్రులను ఎంపిక చేసింది. దీంతో దశాబ్దం తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) తిరిగి అధికారంలోకి వచ్చింది. కేరళ ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతలు చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, సిద్ధరామయ్య, సుఖ్వీందర్ సింగ్ సుఖు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తదితరులు హాజరయ్యారు. పార్టీ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. సీఎం సతీశన్ ఆర్థిక, ఓడరేవుల శాఖలతో సహా పలు కీలక పోర్ట్‌ఫోలియోలను తనవద్దే ఉంచుకునే అవకాశం ఉంది. సీనియర్ కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాలకు విజిలెన్స్‌తో పాటు హోం శాఖ బాధ్యతలను అప్పగించనున్నట్లు తెలుస్తోంది. కేరళ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్‌కు రెవెన్యూశాఖ కేటాయించాలని యూడీఎఫ్ నిర్ణయం తీసుకుంది. ఇకపోతే కొచ్చికి సమీపంలోని నెట్టూర్‌లో 1964లో వీడీ సతీశన్ జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆయన.. సామాజిక కార్యకర్తగానూ పేరొందారు. కేరళ విద్యార్థి విభాగంతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. తర్వాత యూత్ కాంగ్రెస్‌లో చేరి, పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. తర్వాత కాంగ్రెస్‌లో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ప్రజానేతగా, సంస్కరణాభిలాషిగా ఎదిగారు. 2001లో పరావుర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి, వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. 2021లో ఆయన కెరీర్ మలుపు తిరిగింది. ఆ ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ గెలుపొందగా.. యూడీఎఫ్ విపక్షానికే పరిమితమైంది. కానీ ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా నియమితులయ్యారు. అవినీతి, గోల్డ్ స్మగ్లింగ్ వివాదం, శాంతి భద్రతలు, పరిపాలనాపరమైన వైఫల్యాలను ఎత్తిచూపి పినరయి విజయన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారు. అందుకే ప్రస్తుతం సీఎం ఎంపిక కోసం ఏఐసీసీ పరిశీల కులు జరిపిన అభిప్రాయ సేకరణలో కూడా ఎమ్మెల్యేలు, ప్రజలు సతీశన్‌కే మద్దతు

# రోడ్లపై నమాజ్ చేస్తామంటే కుదరదు

మొదటిపేజీ తరువాయి

'ఉత్తర్‌ప్రదేశ్‌లోని రోడ్లపై నమాజ్‌లు చేయరా అని తరచూ కొందరు నన్ను అడుగుతుంటారు. అలాంటివి ఇక్కడుండవని చెబుతుంటాను. కావాలంటే వెళ్లి చూసుకోమంటాను. రోడ్లున్నవి ప్రజా రవాణా కోసం. ఎవరైనా రోడ్ల కూడళ్ల వద్దకు వచ్చి ట్రాఫిక్‌ను దిగ్బంధించవచ్చా? ప్రజారవాణాకు అంతరాయం కలిగించే హక్కు వారికి ఎవరిచ్చారు?. మరికొందరు అడుగుతుంటారు. తాము ఎక్కువ మంది ఉన్నప్పుడు ఇలా నమాజ్ చేయకుండా ఉండటం సాధ్యం కాదు కదా అంటారు. దానికి మా సమాధానం ఒక్కటే. మసీదుల్లో షిఫ్టుల ప్రకారం నమాజ్ చేసుకోండి. ఇంట్లో జాగా లేకుంటే దానికి తగ్గట్టుగా జనాభా ఉండేలా చూసుకోండి. జనాభాను పెంచుకోకండి. చట్టం అందరికీ సమానమే. ప్రభుత్వ నిబంధనలు కూడా చట్టంతో సమానం' అని యోగి వ్యాఖ్యానించారు. ఇందుకు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. ఇటీవల పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కూడా యోగి ఆదిత్యనాథ్ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. రోడ్లపై నమాజ్‌లను మమతా బెనర్జీ సారథ్యంలోని టీఎంసీ ప్రభుత్వం అనుమతించ డాన్ని తప్పుపట్టారు. ఆయన వ్యాఖ్యలను టీఎంసీ తోసిపుచ్చింది. మైనారిటీలను యోగి ఆదిత్యనాథ్ బెదిరిస్తున్నారంటూ వ్యాఖ్యానించింది. ఇకపోతే కోర్టు కూడా గతంలో ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. రోడ్లపై నమాజుతో ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని హెచ్చరించింది.

# ప్రమాదాల సమయంలో కీలకం'గోల్డెన్ అవర్'

మొదటిపేజీ తరువాయి

అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో విపత్తు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్న అత్యుత్తమ విధానాలకు అనుగుణంగా తెలంగాణలో విపత్తు నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొవడానికి ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని, అత్యాధునిక పరికరాలను పరిశీలించి, వాటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను, ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ మాక్ డ్రిల్ ద్వారా లభించే అనుభవాలతో అధికారులు విపత్తుల సమయంలో మరింత బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. వరదలు, అగ్నిప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వేగవంతమైన స్పందన, వివిధ శాఖల మధ్య సమన్వయం, ముందస్తు సన్నద్ధత ఎంతో కీలకమని ఆయన అన్నారు. ÷–రకృతి విపత్తులు సంభవించినప్పుడు మొదటి గంట ఎంతో కీలకమైనదని, దానిని 'గో డలెన్ అవర్'గా పరిగణించాలని పేర్కొన్నారు. ఆ సమయంలో సిబ్బంది అంతా పూర్తి సమన్వయంతో పనిచేస్తూ, అందుబాటులో ఉన్న అత్యాధునిక ఎక్విప్‌మెంట్‌ను సరిగ్గా వినియోగించి ప్రజలకు తక్షణ సేవలు అందించాలన్నారు. అగ్నిప్రమాదాలు, వరదల సమయంలో అన్ని వ్యవస్థలు సకాలంలో స్పందించి ఆస్తి, ప్రాణ నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రమాదం జరిగిందనే కాల్ రాగానే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా సరైన సమయంలో, సరైన ప్రాంతానికి చేరుకుని బాధిత ప్రజలకు సకాలంలో వైద్య, రక్షణ సేవలు అందించడం అధికారుల బాధ్యత అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. వరదలు, అగ్నిప్రమాదాలు, ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వేగంగా సహాయక చర్యలు చేపట్టడం, అత్యవసర సేవలను సమన్వయం చేయడం కోసం ఇటువంటి మాక్ డ్రిల్‌లు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గత చరిత్రను గుర్తుచేశారు. 1908లో సంభవించిన హైదరాబాద్ మహావరదలను, ఇటీవలి కాలంలో వచ్చిన గోదావరి?కృష్ణా నదుల వరదలను ప్రస్తావిస్తూ... విపత్తుల విషయంలో అప్రమత్తత లేకపోతే ఎంతటి ఘోర నష్టం జరుగుతుందో చరిత్ర చెబుతోందన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక పరికరాలు, శిక్షణ పొందిన రెస్క్యూ బృందాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అడవుల్లో సంభవించే అగ్నిప్రమాదాలు పచ్చదనాన్ని నాశనం చేస్తుంటే, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న అగ్నిప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా విపత్తుల సమయంలో చేపట్టిన రక్షణ చర్యలను అధ్యయనం చేస్తూ తెలంగాణలో అత్యుత్తమ విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. మాక్ డ్రిల్‌లో భాగంగా గాలితో నింపే లైఫ్ బోట్లు, నీటిలో చిక్కుకున్న వారిని రక్షించే అత్యాధునిక సాంకేతిక పద్ధతులు, అత్యవసర తరలింపు చర్యలు, సమన్వయంతో కూడిన రెస్క్యూ ఆపరేషన్‌లను ప్రత్యేక బృందాలు ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించాయి. అనంతరం మంత్రి నెక్లెస్ రోడ్ బోటింగ్ క్లబ్‌ను సందర్శించి అక్కడి రెస్క్యూ కార్యకలాపాలను స్వయంగా పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంత విస్తృత స్థాయిలో మాక్ ఎక్సర్‌సైజ్‌లు నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, విపత్తు నిర్వహణ శాఖ ,జిల్లా అధికారులను మంత్రి అభినందించారు. ఈ భారీ మాక్ డ్రిల్ కార్యక్రమంలో విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి దాసరి హరిచందన, తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, ఎన్‌డీఎంఏ లీడ్ కన్‌స్టలెంట్ మేజర్ జనరల్ (రిటైర్డ్) సుధీర్ బెల్ పాల్గొన్నారు. వీరితో పాటు పోలీస్, ÷ర్, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ , రెవెన్యూ, వైద్య ఆరోగ్య, జీహెచ్ఎంసీ , హైడ్రా, పరిశ్రమలు, రవాణా, పశుసంవర్ధక, వెటర్నరీ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని మాక్ డ్రిల్‌ను

# నిజామాబాద్‌కు పంగానామాలు

మొదటిపేజీ తరువాయి

ఇంకా ఏ ముఖం పెట్టుకుని ఈ జిల్లాలో టీపీసీసీ చీప్ మహేష్ కుమార్ గౌడ్ తిరుగుతున్నారని ప్రశ్నించారు. నిజామాబాద్‌కు అవుటర్ రింగ్ రోడ్ ఇస్తామని హామీ ఇచ్చి మరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందూరు ప్రజలను మోసం చేస్తే వారే బుద్ధి చెబుతారన్నారు. దేవుళ్లను మోసం చేసిన వాడికి ప్రజలను మోసం చేయటం లెక్క కాదని నిజామాబాద్ బీజేపీ ఎంపీ పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి కావని కుండ బద్దలు కొట్టారు. ఇప్పటి వరకు నిజామాబాద్ నగరంలో 25 శాతం డ్రైనేజీ పనులు కూడా పూర్తి కాలేదన్నారు. రూ.162 కోట్లకు గాను కేవలం రూ. 10 కోట్ల నిధులు మాత్రమే యుడిసికి ప్రభుత్వం కేటాయించిందని వివరించారు. 2039 వరకు రాహుల్ ప్రధాని కారని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. అంటే రాహుల్ ఇక ప్రధాని కాలేరని తెలంగాణ సీఎం చెప్పారు. తద్వారా ఇంకో పదేళ్లు దేశంలో బీజేపీ ఉంటుందని తెలంగాణ సీఎం ఒప్పుకున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి బదులు కోమటిరెడ్డి లాంటి జెన్యూన్ పర్సన్‌ని తెలంగాణ ముఖ్యమంత్రిగా నియమించాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలకు ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ స్పష్టం చేశారు. బుల్లెట్ రైల్ కారిడార్ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. పట్టణాన్ని అప్ గ్రేడ్ చేస్తానని ప్రకటించిన బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసిఆర్‌నే ప్రజలు నమ్మలేదని.. ఇక లేని ఫ్యూచర్ సిటీ అంటే నమ్ముతారా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ అరవింద్ చురకలు అంటించారు.

# 'మన దేశం గురించి తెలియకనే ఆ విమర్శలు'.. డచ్ ప్రధానికి భారత్ గట్టి కౌంటర్

మొదటిపేజీ తరువాయి

ది హేగ్‌లో జరిగిన మీడియా సమావేశంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి సిబి జార్జ్ మాట్లాడుతూ.. కేవలం అజ్ఞానం వల్లే ఇలాంటి ప్రశ్నలు, ఆరోపణలు ఎదురవుతున్నాయని స్పష్టం చేశారు. రోబ్ జెట్టన్ ఏమన్నారంటే.. ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశానికి ముందు రోబ్ జెట్టన్ భారత్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో కేవలం పత్రికా స్వేచ్ఛతో పాటు మైనారిటీల హక్కులు ఒత్తిడిలో ఉన్నాయని నిరాధార ఆరోపణలు చేశారు. దీనిపై తమ ప్రభుత్వం ఆందోళన చెందుతోందని ఓ వార్తాపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. ఇలాంటి అంశాలను తాము క్రమం తప్పకుండా భారత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. డచ్ ప్రధాని వ్యాఖ్యలకు భారత్ తన ప్రజాస్వామ్య బలాన్ని తెలియజేసేలా గణాంకాలతో కూడిన కౌంటరిచ్చింది. భారత్ 140 కోట్ల జనాభాతో, 5,000 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన గొప్ప వైవిధ్యభరితమైన దేశమని జార్జ్ గుర్తుచేశారు. హిందూ, బౌద్ధ, జైన, సిక్కు మతాలు ఇక్కడే పుట్టాయని తెలిపారు. అన్ని మతాలు శతాబ్దాలుగా వర్ధిల్లుతున్నాయని చెప్పారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 90 శాతం కంటే ఎక్కువ మంది ఓటర్లు పాల్గొనడమే భారత ప్రజాస్వామ్య శక్తికి నిదర్శనమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు దేశంలో మైనారిటీల జనాభా 11 శాతంగా ఉంటే ప్రస్తుతం అది 20 శాతానికి పైగా చేరిందని ఇది మన సమ్మిళితత్వానికి నిదర్శనమని జార్జ్ కౌంటర్ ఇచ్చారు. అయితే, మోదీతో భేటీ అనంతరం డచ్ ప్రధాని జెట్టన్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. ఇరు దేశాలూ ప్రజాస్వామ్యానికి, సుపరిపాలనకు ఎంతో ప్రాధాన్యం ఇస్తాయని పేర్కొనడం గమనార్హం.

# ఈపీసెట్ 2026 లో ఎంజేపి విద్యార్థుల హవా

మొదటిపేజీ తరువాయి


**హైదరాబాద్,మే18నీలగిరి వార్త:** మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సోసైటీ విద్యార్థులు ఈఏపీసెట్–2026 ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. అగ్రికల్చర్ , ఫార్మసీ మరియు ఇంజనీరింగ్ విభాగంలో ఉన్నత విద్యా కోర్సుల కోసం నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షలో 3781 మంది విద్యార్థులు క్వాలి÷ అయ్యారు. వీరిలో ఐదువేల లోపు ర్యాంక్ 46మంది విద్యార్థులు, పదివేల లోపు ర్యాంక్ 178 మంది విద్యార్థులు సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో హర్షిణి (516వ ర్యాంక్), కల్పిత (1315 ర్యాంక్), కె. శ్రవణ్ కుమార్ (1377 ర్యాంక్), టి. నవ్య(1692 ర్యాంక్) అత్యుత్తమ ర్యాంక్ సాధించగా, ఇంజనీరింగ్ విభాగంలో బి. అనిరుధ్ (3513 ర్యాంక్ ), జి. వినోద్ కుమార్ (3568 ర్యాంక్ ), ఎన్. రుషిక్ వర్మ (4433 ర్యాంక్) సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో మొత్తం 1626 మంది ఎంజెపి విద్యార్థులు క్వాలి÷ కాగా వీరిలో ఐదు వేల లోపు ర్యాంక్ సాధించిన వారు 43 మంది విద్యార్థులు, పదివేల లోపు ర్యాంక్ సాధించిన వారు 122 మంది విద్యార్థులు ఉన్నారు. 20000 లోపు ర్యాంక్ 247 మంది విద్యార్థులు, 40000 లోపు ర్యాంక్ 703 మంది విద్యార్థులు సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో 2155 మంది విద్యార్థులు క్వాలి÷ కాగా వారిలో 5000 లోపు ర్యాంక్ ముగ్గురు విద్యార్థులు, 10000 లోపు ర్యాంక్ 56 మంది విద్యార్థులు, 20000 లోపు ర్యాంక్ 167 మంది విద్యార్థులు, 40000 లోపు ర్యాంక్ 412 మంది విద్యార్థులు సాధించారు. ఉన్నత విద్యా కోర్సుల్లో చేరేందుకు అరజత సాధించిన విద్యార్థులను, బోధన సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, ముఖ్య కార్యదర్శి బాల మాయా దేవి గారు, ఎం జె పి కార్యదర్శి బడుగు సైదులు గారు అభినందించారు. ఈ ఫలితాలు బీసీ గురుకుల విద్యాసంస్థల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ప్రత్యేక శిక్షణ, క్రమశిక్షణకు నిదర్శనంగా నిలుస్తున్నాయని వారు కొనియాడారు. ప్రభుత్వం గురుకుల విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రత్యేక దృష్టి సారించిందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు మెరుగు పరిచామని, ప్రత్యేక ఆన్ లైన్ కోచింగ్ ద్వారా విద్యార్థులకు అవసరమైన పోటీ పరీక్షల శిక్షణ అందిస్తున్నామని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండు కాలేజీ ఆఫ్ ఎక్సలెన్స్ మాత్రమే ఉండగా గత ఏడాది కొత్తగా పది సిఓఇలు లు, ఈ ఏడాది మరో పది సిఓఇలు ఏర్పాటు చేశామన్నారు. వచ్చే ఏడాది మరింత ఎక్కువ సంఖ్యలో బీసీ గురుకుల విద్యార్థులు ఉన్నత విద్యా కోర్సులకు శిక్షణ తీసుకుని అత్యుత్తమమైన ఫలితాలు సాధిస్తారని ఆయన

# కేరళంలోనూ మహిళలకు ఉచిత బస్సు

మొదటిపేజీ తరువాయి

వృద్ధతరం పెరుగుతుండటం, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. సీనియర్ సిటిజన్ల హెల్త్‌కేర్, సామాజిక భద్రత, పునరావాసం, సంక్షేమ పథకాలను ఈ ప్రత్యేక శాఖ సమన్వయం చేస్తుందని చెప్పారు. ఆశావర్కర్ల గౌరవ వేతనాన్ని రూ.3,000కు పెంచుతున్నట్టు కూడా ముఖ్యమంత్రి సతీశన్ ప్రకటించారు. కేరళం హెల్త్‌కేర్ సిస్టంలో ఆశా వర్కర్లు చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. వర్కర్లు, హెల్పర్లకు రూ.1,000 చొప్పున వేతనం పెంచుతున్నామని, పాఠశాలల్లో వంటపనులు చేస్తున్న వారు, సహాయక సిబ్బంది, ప్రీ–ప్రైమరీ టీచర్లకు అదనంగా రూ.1,000 వేతనం పెంచుతున్నామని చెప్పారు. 2023 నవ కేరళం యాత్ర సందర్భంగా యువజన కాంగ్రెస్ నేతలపై జరిగిన దాడులపై ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేస్తున్నట్టు సీఎం సతీశన్ ప్రకటించారు. ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజల నమ్మకాన్ని పునరుద్ధించేందుకు, జవాబుదారీతనాన్ని పాదుకొలిపేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రాన్ని త్వరలోనే విడుదల చేస్తామని, రుణాలు, వ్యయం, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై పారదర్శకతకు కట్టుబడి ఉంటామని తెలిపారు.

# నూతన బస్టాండ్ పరిశీలన







**కమాన్ పూర్ ( రామగిరి)నీలగిరి వార్తమే 18.** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణలో భాగంగా గ్రామ బస్టాండ్ తొలగించబడటంతో గ్రామ ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా ఎండాకాలం మరియు రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, సోమవారం కల్వచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి బస్టాండ్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సౌకర్యవంతమైన కొత్త బస్టాండ్ ఏర్పాటుపై చర్చించడంతో పాటు, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సామూహిక టాయిలెట్స్ నిర్మాణానికి అనువైన స్థలాలను కూడా పరిశీలించడం జరిగింది. అలాగే సంబంధిత గౌరవ మంత్రి గారి దృష్టికి మరియు జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి, గ్రామ ప్రజలకు శాశ్వత పరిష్కారం లభించేలా సత్వర చర్యలు తీసుకునే దిశగా కృషి చేస్తానని సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బండ సంపత్, స్థానికులు పింగిలీ శ్రావణ్ కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో తీవ్రనిర్లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

వికారాబాద్ జిల్లా బోంరాస్ పేట మండలంలోని తుంకిమెట్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు పరిస్థితి ధీనంగామారిందన్నారు. వంంైతుల పరిస్థితి ఈ విధంగా ఉంటే రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చున్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటో పె÷–దదె ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్మంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ , తదితరులు పాల్గొన్నారు.

# విపత్తులపై మాక్ డ్రిల్‌తో అప్రమత్తత





## ప్రాణ, ఆస్తి నష్టాల నివారణే లక్ష్యం

## నిర్మల్‌లో ఘనంగా విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్

## పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**మే 18, 2026- నిర్మల్ నీలగిరి వార్త**

ప్రకృతి విపత్తుల సమయంలో అప్రమత్తంగా వ్యవహరిస్తే ప్రాణ, ఆస్తి నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు. జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎన్‌డీఎంఏ), రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వ ర్యంలో సోమవారం నిర్మల్ పట్టణంలోని వైయస్సార్ కాలనీలో విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాలు, వరదల వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను సురక్షిత ప్రాం తాలకు తరలించడంలో వివిధ శాఖల



మధ్య సమన్వయం అత్యంత కీలకమని అన్నారు. ఇలాంటి మాక్ డ్రిల్స్ నిర్వహించడం ద్వారా అధికారులు, సిబ్బంది అత్యవసర సమయాల్లో వేగంగా స్పందించే సామర్థ్యాన్ని పెంపొందిం చుకోవచ్చని తెలిపారు. ప్రజల్లో కూడా విపత్తుల పట్ల అవగాహన, అప్రమత్తత పెరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్ర మాన్ని విజయవంతం చేసిన అన్ని శాఖల అధికారులను ఆయన అభినం దించారు. మాక్ ఎక్సర్‌సైజ్‌లో భాగంగా వరదలు ముంచెత్తినట్లుగా కృత్రిమ పరిస్థితులు సృష్టించి రక్షణ చర్యలను ప్రదర్శించారు. వరదల్లో చిక్కుకున్న ప్రజలను బోట్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించడం, బాధితులకు ప్రథమ చికిత్స అందించడం, అనంతరం ఆసుపత్రులకు తరలించడం వంటి చర్యలను అధికారులు ప్రత్యక్షంగా నిర్వ హించారు. అలాగే పునరావాస కేంద్రాల్లో భోజన, వసతి సదుపాయాల కల్పన ప్రక్రియను కూడా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పుష్కర అధికారులు అంకితభావంతో పని చేయాలి.






## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి.మే 18, నీలగిరి వార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో నిర్వహించే సరస్వతి అంత్య పుష్కరాల విధులు కేటాయించిన అధికారులు, సిబ్బంది విధుల పట్ల అంకితభావంతో పని చేయాలని, అనుక్షణం అప్రమ త్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యా లయంలో పుష్కర విధులు కేటా యించిన అధికారులు, సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, ఈ 12 రోజులు చాలా ప్రధానమని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో గత సంవత్సరం పెద్ద ఎత్తున సరస్వతి పుష్కరాలు జరుపుకున్నామని, ఆవిధంగానే అంత్య పుష్కరాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతిరోజు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికార యంత్రం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి అధికారికి కేటా యించిన విధులను బట్టి ఆయా ప్రాంతాల్లో ముందస్తుగా పర్యటించి ఏర్పాట్లు పరిశీలన చేయాలని ఆదేశిం చారు. గైర్హాజరైన అధికారులకు, సిబ్బందికి మెమోలు జారీ చేయాలని, తగు చర్యలు నిమిత్తం ఆయా శాఖలకు సిఫారసు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. 21వ తేదీ ఉదయం 5.30 గంటలకు పుష్కరాలు ప్రారంభ మవు తాయని తెలిపారు. ప్రతి రోజు స్వామీ జిలు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రోటో కాల్ పాటించాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. సమాచారం సమగ్రంగా అందిం చేందుకు కమాండ్ కంట్రోల్ రూము ఏర్పాటు చేయనున్నామని, అలాగే వాకి టాకీ ద్వారా దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రత్యేక వైద్యులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ 12 రోజులు చాలా ముఖ్యమని ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమన్వయంతో పని చేయా లని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దేవాలయంలో భక్తులు క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తులు నదిలోకి వెళ్లకుండా గజ ఈతగాళ్ళతో నాటు పడవల ద్వారా పహారా నిర్వహించనున్నట్లు తెలిపారు. విధులు నిర్వహించే అధికారులు సిబ్బందిని పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి సమస్య రాకుండా చర్యలు తీసుకో వాలన్నారు. తాత్కాలిక బస్టాండ్ నుంచి ఘాట్స్ వరకు భక్తుల సౌకర్యార్థం ఉచితంగా షటిల్ బస్సులు నడపాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీఆర్వో వసంత కుమారి, భూపాలపల్లి, కాటారం ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్ అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఇంధన కొరత లేదు

## పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ సరఫరా పూర్తి స్థాయిలో కొనసాగుతోంది

## పుకార్లను నమ్మొద్దంటూ ప్రజలకు ఓఎంసీల విజ్ఞప్తి

## డీఏసీ విధానం అమలులో తెలంగాణ దేశంలోనే ముందంజ

**హైదరాబాద్, మే 18,నీలగిరి వార్త ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, గృహావసర ఎల్పీజీ సరఫరా ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగ ుతోందని చమురు మార్కెటింగ్ సంస్థలు (ఓఎంసీలు) స్పష్టం చేశాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇంధన నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ఎక్కడా కొరత పరిస్థితులు లేవని వెల్లడించాయి. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచా రాలను నమ్మవద్దని సూచించాయి. ఓఎంసీల రాష్ట్ర కో-ఆర్డినేటర్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, రాష్ట్రంలో పెరుగుతున్న అవసరాలకు అనుగ ుణంగా ఇంధన సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. రవాణా, పంపిణీ వ్యవస్థలను మరింత వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ నెల తొలి 15 రోజుల్లోనే పెట్రోల్ సరఫరాలో 14.2 శాతం, డీజిల్ సరఫరాలో 15.7 శాతం వృద్ధి నమోదైందని వెల్లడించారు. వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా గృహావసర ఎల్పీజీ వినియోగంలో సాధా రణ తగ్గుదల కనిపిస్తోందని తెలిపారు. దీంతో సిలిండర్ బుకింగ్స్ కూడా కొంత మేర తగ్గాయని పేర్కొనారు. ఈ నెలలో నిన్నటి వరకు మొత్తం 20.06 లక్షల గృహావసర ఎల్పీజీ సిలిండర్లను వినియోగదారులకు అందజేసినట్లు తెలిపారు. ఇది వేసవి సీజన్‌కు సాధారణ సరఫరా స్థాయేనని వివరించారు. ఎల్పీజీ వినియోగదారులు ఎస్ఎంఎస్, మిస్డ్ కాల్, ఐవీఆర్ఎస్, ఆన్‌లైన్ వేదికల ద్వారా సులభంగా సిలిండర్లు బుక్ చేసుకోవచ్చని ఓఎంసీలు సూచి ప్రయో జనాలు అందేలా చూసేందుకు డెలివరీ అథెంటికేషన్ కోడ్ 90% పైగా ఉందని, త్వరలోనే వంద శాతానికి చేర్చే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు పేర్కొన్నాయి. ఇందుకు వినియోగదారులు, గ్యాస్ ఏజెన్సీల సహకారం అవసరమని కోరాయి. ఇటీవల సోషల్ మీడియాలో ఇంధన కొరత, పెట్రోల్ బంకుల మూసివేత వంటి తప్పుడు వార్తలు ప్రచారంలోకి వస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఓఎంసీలు విజ్ఞప్తి చేశాయి. అధికారిక సంస్థలు విడుదల చేసే సమాచారాన్నే విశ్వసిం చాలని, వదంతులను నమ్మి ఆందోళనకు గురికావద్దని మరోసారి స్పష్టం చేశాయి.












# కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కేంద్ర మంత్రి పదవి నుండి వెంటనే భర్తరఫ్ చేయాలి

## బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ దర్నా

**చొప్పదండి ని.వ గంగాధర మండలం మే 18, నీలగిరి వార్త**




కేంద్ర హోం శాఖ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్‌ను కేంద్ర మంత్రి పదవి నుండి వెంటనే భర్తరఫ్ చేయాలని, కరీంనగర్ జగిత్యాల ప్రధాన జాతీయ రహ దారి కరీంనగర్ జిల్లా గంగాధర చౌరస్తాపై చొప్పదండి నియోజకవర్గ బిఆర్ఎస్ నాయ కులతో కలసి చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సోమ వారం ధర్నా నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిపై నమోదైన పోక్సో కేసు కారణంగా నైతిక బాధ్యత వహిస్తూ,తన పదవి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథపై నమోదైన ఫోక్సో కేసు మరియు ఇతర ఆరోపణల కారణంగా, కేంద్ర మంత్రిగా బండి సంజయ్ పదవిలో కొనసాగడం దర్యాప్తును ప్రభావితం చేస్తుందని ఆరోపించారు. ఆయనను తక్షణమే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు.

# మంథని మండలం బట్టుపల్లి గ్రామంలో జన జాతీయ గరిమా ఉత్సవం ప్రారంభం

-మే 25 వరకు గిరిజన సంక్షేమ ప్రత్యేక అవగాహన క్యాంపులు

-గిరిజన ప్రజలందరూ ప్రభుత్వ పథకాలను వంద శాతం సద్వినియోగం చేసుకోవాలి

-అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు చేర్చడమే ముఖ్య ఉద్దేశ్యం

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**మంథని ప్రతినిధి, నీలగిరి వార్త మే 18:**

కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన జాతీయ గరిమా ఉత్సవం 2026(జన భాగీదారి అభియాన్) కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథని మండలం బట్టుపల్లి గ్రామం ఎంపిక చేయబడినట్లు, ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారికంగా ప్రారంభించినట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మే 18 నుండి మే 25 వరకు బట్టుపల్లి గ్రామంలో గిరిజన ప్రజల కోసం ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్క గిరిజన లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలను వంద శాతం చేరవేయడమే ఈ అభియాన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక క్యాంపుల ద్వారా ఆధార్ కార్డ్, ఆయుష్మాన్ భారత్ కార్డ్, పి యం కిసాన్ సమ్మాన్ నిధి, కిసాన్ క్రెడిట్ కార్డ్, పి యం జన ధన యోజన, అటవీ హక్కుల చట్టం పట్టా, రేషన్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రాలతో పాటు ఉచిత ఆరోగ్య సేవలు ప్రతి ఒక్క అర్హునికి అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బట్టుపల్లి గ్రామ గిరిజన ప్రజలందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# నీతి ఆయోగ్ సంపూర్ణత అభియాన్‌పై వీడియో కాన్ఫరెన్స్

**నీలగిరి వార్త ఆసిఫాబాద్, మే 18, 2026:**

నీతి ఆయోగ్ ద్వారా సంపూర్ణత అభియాన్‌లో భాగంగా అకాంక్షిత జిల్లా కార్యక్రమంలో జిల్లాలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ కె. హరిత అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి న్యూఢిల్లీలోని నీతి ఆయోగ్ కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. నీతి ఆయోగ్ సీఈవో నీతి చిబ్బార్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు దేశంలోని అకాంక్షిత జిల్లాలు, అకాంక్షిత బ్లాక్‌లలో చేపడుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాంక్షిత జిల్లా, అకాంక్షిత బ్లాక్ కార్యక్రమంలో భాగంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. తిర్యాని మండలంలో ఆర్ట్ విలేజ్, లైబ్రరీ ప్రాజెక్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, అకాంక్షిత మండల సమన్వయకర్త బాలరాజు, రాజారామ్ పాల్గొన్నారు.






# మలక్ పేట ఎల్ఐసీ బ్రాంచ్‌ను సందర్శించిన హైదరాబాద్ సీనియర్ డివిజన్ మేనేజర్ కే. సంధ్యారాణి





పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి ఆహ్వానించి సన్మానించిన ఎస్ బి ఎం. రాము చౌహాన్

అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ జి. రమేష్!!

మలక్ పేట ఎల్ఐసి బ్రాంచ్ కు ప్రత్యేకత ఉంది!!

కోటి రూపాయల వ్యాపారం సాధించిన డివో మధుకర్ ఏజెంట్ వెంకటరత్నం కు ఘన

## సన్మానం!

హైదరాబాద్ మలక్ పేట నీలగిరి వార్త

మలక్ పేట ఎల్ఐసీ బ్రాంచ్ 2026 సంవత్సరంలో అద్భుతమైన వ్యాపార అభివృద్ధిని సాధించింది. గత 2025-26 ఆర్థిక సంవత్సరంలో రెండు కోట్ల రూపాయల వ్యాపారం సాధించగా, ప్రస్తుత 2026-27 సంవత్సరానికి గాను ఇప్పటికే కోటి రూపాయల వ్యాపారాన్ని పూర్తి చేసుకుంది. ఈ విజయానికి ప్రతీకగా, కోటి రూపాయల వ్యాపారం సాధించిన డెవలప్‌మెంట్ ఆఫీసర్ ( డిఓ ) మధుకర్ , ఏజెంట్ వెంకటరత్నం ను అభినందించేందుకు హైదరాబాద్ సీనియర్ డివిజన్ మేనేజర్ (ఎస్ డి ఎం ) కే. సంధ్యారాణి సోమవారం మలక్పేట బ్రాంచ్‌ను సందర్శించారు. మలక్ పేట ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ (ఎస్ బీ ఎం ) ఎస్. రాము చౌహాన్ ఆహ్వానం మేరకు విచ్చేసిన ఎస్ డి ఎం కే. సంధ్యారాణికి బ్రాంచ్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్ బి ఎం రాము చౌహాన్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ జి .రమేష్ లు ఆమెకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు.?ఈ సందర్భంగా సీనియర్ డివిజన్ మేనేజర్ కే. సంధ్యారాణి మాట్లాడుతూ మలక్ పేట బ్రాంచ్ ఎంతో ప్రత్యేకమైనదని కొనియాడారు.?"నేను ఎస్ డి ఎం బాధ్యతలు స్వీకరించిన తర్వాత గతంలో ఈ బ్రాంచ్ నుండి శేషయ్య రెండు కోట్ల వ్యాపారం సాధించి నన్ను ఆహ్వానించారు. కానీ అనివార్య కారణాల వల్ల ఆనాడు నేను రాలేకపోయాను. నేడు ఎస్ బి ఎం రాము చౌహాన్ ఆహ్వానం మేరకు రావడం, అది కూడా మధుకర్ గత సంవత్సరం కోటి రూపాయల వ్యాపారాన్ని పూర్తి చేసి ఈ ఏడాది సైతం కోటి రూపాయల వ్యాపారం చేయడం ఎంతో శుభసూచకం. వ్యాపార అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరినీ అభినందించి, కృతజ్ఞతలు తెలపడం ఎల్ఐసీలో ఎప్పటి నుంచో వస్తున్న మంచి సాంప్రదాయం." అని ఆమె పేర్కొన్నారు. మలక్ పేట బ్రాంచ్ లో ఒక ఆరోగ్యకరమైన వ్యాపార వాతావరణం కొనసాగుతుండటం సంతోషకరమని, టీమ్ వర్క్‌తో బ్రాంచ్‌ను నడిపిస్తున్న ఎస్ బి ఎం రాము చౌహాన్ ను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో బ్రాంచ్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.బ్రాంచ్ మేనేజర్ ( ఎస్ బీ ఎం ) ఎస్. రాము చౌహాన్ మాట్లాడుతూ... గతంలో తాను పిఠాపురంలో పనిచేస్తున్న సమయంలోనే డైనమిక్ ఆఫీసర్ అయిన కే. సంధ్యారాణి కి రాజమండ్రికి ఆన్ ప్రమోషన్ పై ఎస్ బి ఎం గా వచ్చారని తాను బదిలీ అయ్యి దేవరకొండకు వెళ్లడం జరిగిందని కానీ ఆ సమయంలో ఆమె నేతృత్వంలో పనిచేసే అవకాశం కోల్పోయినందుకు ఏడాది కాలంగా బాధపడ్డానని తెలిపారు. భగవంతుని దయవల్ల ఆమె తిరిగి హైదరాబాద్ డివిజనల్ మేనేజర్‌గా రావడం, ఆమె పరిధిలో పనిచేసే అవకాశం రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బ్రాంచ్ వ్యాపార అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకొని కోటి రూపాయల వ్యాపార లక్ష్యాన్ని సాధించిన డివో మధుకర్, ఏజెంట్ వెంకటరత్నం లను ఎస్ డి ఎం కే. సంధ్యారాణి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ జి .రమేష్, డి వో లు , ఏజెంట్ మిత్రులు క్లాస్ 1 ఆఫీసర్స్ , క్లాస్ త్రీ ఎంప్లాయిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపత్రికలు, డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు పెంచాలి

సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ కు టీబ్ల్యూజేఎఫ్ వినతి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రాష్ట్రవ్యాప్తంగా చిన్న పత్రికలకు ప్రింటింగ్ ఎడిషన్ల వారీగా అక్రిడిటేషన్ కార్డులు పెంచాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అలాగే డెస్క్ జర్నలిస్టులకు ప్రింటింగ్ ఎడిషన్లతోపాటు జిల్లా కేంద్రాల్లో కూడా అక్రిడిటేషన్లు కేటాయించాలని సూచించింది. అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్లో 'రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ జి ముకుందరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇండ్లస్థలాలు, అక్రిడిటేషన్ల హెల్త్ కార్డులపై సుదీర్ఘంగా చర్చించారు. చిన్న పత్రికలకు సంబంధించి ఉమ్మడి జిల్లాల వారీగా పబ్లికేషన్ కేంద్రాల్లో నియోజకవర్గానికి రెండు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని సూచించారు. ఈవిషయమై జర్నలిస్టు సంఘాలతో జరిగిన సమావేశంలో రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ఈ సందర్భంగా పూర్తి వివరాలతో కూడిన వినతిపత్రం సమర్పించినట్టు గుర్తు చేశారు. ఈ మేరకు చిన్నపత్రికలకు సహకరించాలని సూచించారు. అలాగే అక్రిడిటేషన్ల జీవోలను సవరించి చిన్నపత్రికలకు అక్రిడిటేషన్లు జారీచేయాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలావుండగా డెస్క్ జర్నలిస్టులకు సంబంధించి అదనంగా కార్డులు ఇవ్వాలని కోరారు. ప్రింటింగ్ కేంద్రాలతోపాటు జిల్లాల కేంద్రాల్లో పనిచేసే డెస్క్ జర్నలిస్టులకూ అక్రిడిటేషన్ కార్డులు కేటాయించాలని స్పెషల్ కమిషనరు విన్నవించారు. ఈ మేరకు డెస్క్ జర్నలిస్టుల విధులు, వారు ఎక్కడెక్కడి నుంచి బాధ్యతలు నిర్వర్తిస్తారో ఆయన దృష్టికి తెచ్చారు. అలాగే రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ సమావేశాలకు కార్మిక శాఖ గుర్తించి, ఇచ్చిన ఆదేశాల ప్రకారం యాక్టింగ్ ప్రెసిడెంట్ పి రాంచందర్, ప్రధానకార్యదర్శి బి. బసవపున్నయ్య నేతృత్వంలోని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)నే కోర్టు తీర్పు వచ్చేవరకు ప్రత్యేక ఆహ్వానితులుగా పిలవాలని కోరారు. ఈ మేరకు సమస్యల పరిష్కారానికి స్పెషల్ కమిషనర్ హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ, బి. రాజశేఖర్, కార్యదర్శులు ఈ చంద్రశేఖర్, గంద్ర నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# 1854 రోజులుగా పేదలకు అన్నార్తులకు అన్నదానం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

అన్నదానంతో పాటు వాటర్ బాటిల్స్ పంపిణీ.....మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1854 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమ వారం రోజున లక్ష్మీ గణపతి, రాజన్న భేమేశ్వర ఆలయం వద్ద 50 మంది అన్నార్తులకు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటిఅన్నదాతలుగా సోమవారం సందర్భంగా జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ పెళ్లిరోజు సందర్భంగా మాధవి రామేశ్వర రావు దేశ్ పాండే చిరంజీవి గంజి మోక్షిత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నాగారం సికింద్రాబాద్ వాస్తవ్యులు తాతయ్య గారైన చాడగొండ రాజిరెడ్డి లిశాశ్వత అన్నదాత లుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వర రావు స్నేహాలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత కొడుకులు కోడళు : ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు శిరీష సాయిచంద్ర శర్వాణి రవిచంద్ర హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని, పుట్టిన, పెళ్ళిరోజు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూట అన్నదానం చేయలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ నంబరు 92469 39388 కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ నాగుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు







# రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ను కలిసిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర ఐటి శాసనసభ వ్యవహారముల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ని సెక్రటెరేట్ లోని వారి కార్యాలయంలో సోమవారం దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ,వారి కుమారుడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నేనావత్ దేవరన్ నాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు.దేవరకొండ నియోజకవర్గం ప్రజా సమస్యలపై మంత్రి అడిగి తెలుసుకున్నారు.



# రోడ్ల వెంట కంపచెట్ల తొలగింపు

ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట

5 వ ,వార్డు కౌన్సిలర్ నేనావత్ శ్రీకన్య సేవ్య నాయక్

దేవరకొండ నీలగిరి వార్త


దేవరకొండ పట్టణంలోని 5వ వార్డులో సమస్యలు పరిష్కరించేందుకు పెద్దపీట వేస్తానని ఐదో వార్డ్ కౌన్సిలర్ నేనావత్ శ్రీ కన్య సేవ్య నాయక్ అన్నారు. దీర్ఘకాలికంగా బంజారా కాలనీ వెంట రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని తన దృష్టికి వచ్చిందని సోమవారం కంప చెట్లను జెసిబి ద్వారా తొలగించడం ద్వారా ప్రజల సమస్య తీరిందని తనకు వార్డులోని అన్ని వర్గాల ప్రజల అవసరాలను తీర్చడం కోసం తాను పనిచేస్తానని తెలిపారు. వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ ఐదో వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.



# దేవరకొండ నూతన ఆర్డీవో గా పి. పద్మప్రియ

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ నూతన ఆర్డీవో గా పి పద్మ ప్రియ సోమవారం బాధ్యతలను స్వీకరించారని ఆర్డీవో కార్యాలయం తెలిపింది. ఇక్కడ పనిచేసిన ఆర్డీవో రమణారెడ్డి బదిలీపై వెళ్లారని తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఆర్డీవో పి. పద్మప్రియ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా రెవెన్యూ సమస్యలతో పాటు ప్రజావాణి కార్యక్రమాలలో వచ్చే ఫిర్యాదులను పరిష్కరించే దిశగా తమ కార్యాలయ అధికారులు తాసిల్దార్ లు బాధ్యతాయుతంగా పనిచేస్తారని తెలిపారు. నూతన ఆర్డీవోను కార్యాలయ సిబ్బంది తహసీల్దారులు ఆహ్వానం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు



# ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్ష ఎన్నికల్లో కలకోట లక్ష్మయ్యని గెలిపించుకుందాం

నీలగిరి వార్త, సూర్యాపేట:

మేనెల 31న జరిగే సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థి కలకోట లక్ష్మయ్య కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేసిన ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు వెంపటి పురుషోత్తం, ఉప్పలంచు కృష్ణ వారి నామినేషన్లను ఉపసంహరించుకొని తనకు మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే తాను ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను చిత్తశుద్ధితో అమలు చేస్తానని చెప్పారు. పట్టణంలోని నిరుపేద ఆర్యవైశ్యులకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. పట్టణ ఆర్యవైశ్య సంఘ అభివృద్ధి తన లక్ష్యమన్నారు. పేదలకు అండగా ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ నెల 31న జరిగే ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్ష ఎన్నికల్లో పట్టణంలోని ఆర్యవైశ్యులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వెంపటి పురుషోత్తం, ఉప్పలంచు కృష్ణ, యామా సంతోష్, శ్రీరంగం రాము, వంగవేటి రమేష్, వెంపటి రమేష్, ప్రసాద్, వెంపటి శబరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



# బోర్ బావికి విద్యుత్ మీటర్ ఇవ్వాలని ఏఈకి వినతి

**మల్కాజ్‌గిరి నీలగిరి వార్త**

భగత్ సింగ్ నగర్ కాలనీలోని బోర్ బావికి కొత్త విద్యుత్ మీటర్ మంజూరు చేయాలని కోరుతూ కాలనీవాసులు సోమవారం విద్యుత్ శాఖ ఏఈ సుమతి క్రిస్టినాకు వినతిపత్రం అందజేశారు. కాలనీలో కొంతకాలంగా మీటర్ లేక ఇబ్బందులు పడుతున్నామని, ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులను కలిసినట్లు వారు తెలిపారు. ?ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుపాకుల జనార్దన్, హరి కోటేష్, టి. శ్రీనివాస్‌లతో పాటు కాలనీవాసులు లింగమయ్య, కృష్ణమూర్తి, దేవప్రసాద్, శ్రీధర్, వేణు, శ్రీకాంత్, దాస్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# కేశవ్ నగర్‌లో డ్రైనేజీ పనుల పరిశీలన

## నాణ్యతతో, త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలోని కేశవ్ నగర్‌లో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు కలిసి పరిశీలించారు. జలమండలి డీ.జీ.ఎమ్ విద్యాసాగర్ మరియు మేనేజర్ సాయిబాబ కలిసి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాలనీవాసుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈ డ్రైనేజీ పనులను అత్యంత నాణ్యతతో మరియు గడువులోగా త్వరగా పూర్తి చేయాల అధికారులను కోరారు. పనుల్లో ఎలాంటి అలసత్వం వహించకూడదని సూచించారు.?ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుపాకుల జనార్దన్, హరి కోటేష్, టి. శ్రీనివాస్ లతో పాటు కాలనీవాసులు ఎం.పి. ఆనంద్, ఈశ్వర్ గౌడ్, లింగమయ్య, కృష్ణమూర్తి, దేవప్రసాద్, శ్రీధర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# వర్షాకాలానికి ముందే అంజయ్య నగర్ స్మశాన వాటిక పనులు పూర్తి చేయాలి - ఆంజనేయులు సాగర్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ స్మశాన వాటిక పునరుద్ధరణ పనులను వర్షాకాలానికి ముందే అత్యవసరంగా చేపట్టాలని కోరుతూ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ సిఎంసి కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సిఎంసి అడిషనల్ కమిషనర్ గీతా రాధిక ను కలిసి వినతిపత్రం అందజేశారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం స్మశాన వాటికలో ప్రజలు కర్మకాండలు నిర్వహించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని ఆయన వివరించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి వెంటనే పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని కోరారు.

ఈ విషయంపై స్పందించిన అడిషనల్ కమిషనర్ గీతా రాధిక టెండర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి పనులు త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపాడు. ఈ కార్యక్రమంలో అంజయ్య నగర్ కాలనీ అధ్యక్షులు నరసింహ సాగర్, జి రవి సాగర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# బలరాం నగర్ డివిజన్‌లో ముమ్మర పాదయాత్ర..

## ప్రజా సమస్యల పరిష్కారానికి మోర శ్రీకాంత్ ముదిరాజ్ హామీ!

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు, మన ప్రియతమ నాయకుడు మైనంపల్లి హనుమంతన్న ఆదేశాల మేరకు.. ఈరోజు బలరాం నగర్ (184) డివిజన్ పరిధిలో డివిజన్ అధ్యక్షులు మోర శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముమ్మర పాదయాత్ర నిర్వహించారు. వెస్ట్ శ్రీకృష్ణ నగర్ కాలనీలో పాదయాత్ర చేసిన సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన:
డ్రైనేజీ సమస్య సీసీ రోడ్ల నిర్మాణంవిద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలను కాలనీ అసోసియేషన్ సభ్యులతో మాట్లాడి స్వయంగా తెలుసుకున్నారు."ఈ సమస్యలన్నింటినీ త్వరలోనే సంబంధిత ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, కాలనీ సమస్యల శాశ్వత పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తాను. ఈ వేసవికాలం సందర్భంగా మూగ జీవాల దాహార్తిని తీర్చడానికి మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా సరఫరా చేస్తున్న మంచినీళ్ల తొట్టిలను ఓల్డ్ నేరేడ్మెట్ బస్తీలోని:శ్రీవాణి నికేతన్ హై స్కూల్,మల్లన్న దేవాలయం,ఎల్బీనగర్‌వెస్ట్ శ్రీకృష్ణ నగర్ కాలనీలోని పలు ప్రధాన ప్రదేశాల్లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సనాధి శంకర్, శ్రీశైలం ముదిరాజ్, శ్రీనివాస్ యాదవ్, మల్లేష్ గౌడ్, లక్ష్మణ్ ముదిరాజ్, చిన, సాయికుమార్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, సాయికిరణ్, సాయి సుందర్, ప్రదీప్ కుమార్, ఎస్ శ్రీనివాస్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# వైభవంగా ఆయాన్ కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవం

## రెండు లక్షల ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి

### ఆర్ కృష్ణయ్య రాజ్యసభ సభ్యులు

**ఎల్బీనగర్ నీలగిరి వార్త:**

దిల్‌సుఖ్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయాన్ ఇన్‌స్టిట్యూట్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హాజరై అయాన్ ఇనిస్ట్యూట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ, పోటీ పరీక్షల కోసం శిక్షణ అందిస్తున్న మహమ్మద్ అన్వర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. రాత పరీక్షలతో పాటు ఫిజికల్ ట్రైనింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా యువత ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికీ ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలోని పోలీస్, విద్య, వైద్యం, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖల్లో భారీ సంఖ్యలో ఖాళీలు ఉన్నాయని, వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జాబ్ క్యాలెండర్ లేకపోవడంతో నిరుద్యోగ యువత వయోపరిమితి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలు త్వరగా పరిష్కరించకపోతే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నీలం వెంకటేష్, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి అనంతయ్య, విద్యార్థి సంఘం అధ్యక్షులు పగిళ్ల సతీష్, బీసీ సంఘం అధ్యక్షులు రాజేందర్, బీసీ సంఘం కన్వీనర్ శివకుమార్ యాదవ్,ఎత్తరి భీమ్రాజ్, సెక్రెటరీ జనరల్ అంజి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా ఆయాన్ కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవం
రెండు లక్షల ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి
ఆర్ కృష్ణయ్య రాజ్యసభ సభ్యులు
ఎల్బీనగర్ నీలగిరి వార్త:
దిల్‌సుఖ్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయాన్ ఇన్‌స్టిట్యూట్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హాజరై అయాన్ ఇనిస్ట్యూట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ, పోటీ పరీక్షల కోసం శిక్షణ అందిస్తున్న మహమ్మద్ అన్వర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. రాత పరీక్షలతో పాటు ఫిజికల్ ట్రైనింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా యువత ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికీ ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలోని పోలీస్, విద్య, వైద్యం, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖల్లో భారీ సంఖ్యలో ఖాళీలు ఉన్నాయని, వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జాబ్ క్యాలెండర్ లేకపోవడంతో నిరుద్యోగ యువత వయోపరిమితి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలు త్వరగా పరిష్కరించకపోతే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో నీలం వెంకటేష్, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి అనంతయ్య, విద్యార్థి సంఘం అధ్యక్షులు పగిళ్ల సతీష్, బీసీ సంఘం అధ్యక్షులు రాజేందర్, బీసీ సంఘం కన్వీనర్ శివకుమార్ యాదవ్,ఎత్తరి భీమ్రాజ్, సెక్రెటరీ జనరల్ అంజి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# దళిత కారోబార్‌పై దాడి.. నిందితుల అరెస్టుకు డిమాండ్

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**

: హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని కోతులనడమ గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కారోబార్ ఎర్రొల్ల సునీల్‌పై జరిగిన దాడి ఘటన కలకలం రేపింది గ్రామ పంచాయతీ విధులు నిర్వహించేందుకు ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్లిన సమయంలోనే తనపై దాడి జరిగిందని బాధితుడు ఆరోపించారు అదే గ్రామానికి చెందిన పోచాల వినయ్ ఆడెపు మణిదీరజ్ ఉద్దేశపూర్వకంగా తనను అడ్డగించి దాడి చేశారని సునీల్ తెలిపారు తాను దళితుడినవే కారణంతో కుల దూషణలకు పాల్పడుతూ అవమానించారని ఆరోపించారు ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ పది రోజులు గడిచినా ఇప్పటివరకు నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఈ ఘటనను తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం నేతలు తీవ్రంగా ఖండించారు ప్రభుత్వ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగిపై దాడి జరగడం దారుణమని మండిపడ్డారు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు పోలీసులు నిర్లక్ష్య వైఖరి వీడి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాతల సదానందం మాట్లాడుతూ "విధులు నిర్వహిస్తున్న కారోబార్‌పై దాడి జరగడం అత్యంత దారుణమని నిందితులను వెంటనే అరెస్ట్ చేయకపోతే ఆందోళనలు చేపడతామని" హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బోనగిరి పోచయ్య, కుడితాడి రవిందర్, ఊదర కోటయ్య, బందెల మొగిలి శ్రీరాములు రాజు, కట్కూరి శ్రీనివాస్, అరపల్లి మురస్వామి, అహ్మద్ పాషా, థామస్ రెడ్డి, నిమ్మల వెంకట్రాములు, వెంకటేశ్వర్లు, గూడెల్లి లక్ష్మణ్, కుమార్, మండ సునీల్, పోలుసారంగపాణి, మమిడి ఉమ తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ విఠలేశ్వర మందిరం ఆలయంలో అఖండ హరినామ సప్త.

**కోటగిరి, మే 18, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో జేష్ట మాసం అధికమాసం రావడంతో నెలరోజులపాటు అఖండ హరినామ సప్త నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా మందిరంలో భజనలు కీర్తనలు చేస్తూ ఆడపడుచులు కోలాటాలు నృత్యాలు లను ప్రదర్శించారు. అఖండ హరినామ సప్త నెల రోజుల పాటు జరుగుతుందని ఉదయం వేళలో 10 గంటల నుంచి 12 గంటల వరకు రాత్రి వేళలో 8 గంటల నుంచి 12 గంటల వరకు భజనలు కీర్తనలతో పాండురంగ భక్తుని ప్రవచనాలు వచ్చిన భక్తులందరికీ వినిపించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేస్తూ నిరంతరం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలా కమిటీ సభ్యులు మొత్తం తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలపై వైఎస్ఆర్సిపి వినూత్న నిరసన




**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : పెట్రోల్ డీజిల్ ధరలు పెరగటం వల్ల సామాన్య ప్రజలపై తీవ్ర భారం పడుతుందని వెంటనే పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని వైఎస్ఆర్సిపి కొవ్వూరు ఇంచార్జ్ తలారి వెంకట్రావు అన్నారు. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలకు వ్యతిరేకంగా సోమవారం కొవ్వూరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. పార్టీ నియోజకవర్గ ఇంచార్జి తలారి వెంకటరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులలు కార్యకర్తలతో కొవ్వూరు వైసిపి పార్టీ కార్యాలయం నుండి , ర్యాలీగా బయలుదేరి ఆటోకు తాళ్లు కట్టి రోడ్డుపై లాగుతూ తమ నిరసనను తెలియజేశారు. ?ఈ సందర్భంగా తలారి వెంకటరావు మాట్లాడుతూ నిత్యం రెక్కాడితే గానీ డొక్కాడని ఆటో కార్మికులు, సామాన్య వాహనదారులు పెట్రో ధరల భారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు మంత్రి లోకేష్ రాష్ట్రం లో వ్యాట్ ట్యాక్స్ ఎక్కువగా ఉండడం వల్ల పెట్రోల్, డీజిల్ ధరలు ఎక్కువగా ఉన్నాయని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ట్యాక్స్ తగ్గించి ధరలను తగ్గిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు కేవలం ఆదాయాల పెంపు కోసమే ప్రజలపై ఇలాంటి భారాలు మోపుతున్నాయని విమర్శించారు. అనంతరం ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ పార్టీ శ్రేణులతో కలిసి కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ వినూత్న నిరసన కార్యక్రమంలో తలారి వెంకటరావు పాటు నియోజక వర్గ పరిశీలకుడు శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ లోని కొవ్వూరు పట్టణ, కొవ్వూరు తాళ్లపూడి, చాగల్లు మండల పార్టీ కన్వీనర్లు చిట్టూరి అన్నవరం, వెంపాటి సురేష్, కొలిసెట్టి నాగేశ్వరరావు, మట్టా వెంకటరావు, నాయకులు గంద్రోతు సురేంద్ర, పామెర్ల నాగేష్, సుంకర సత్యనారాయణ, చౌటపల్లి వీరన్న, జొన్నకూటి పోసిరాజు, కవల నాగేశ్వర రావు, వల్లభశెట్టి శ్రీనివాస్, జుట్టా ఏడుకొండలు, నియోజక వర్గ పరిధిలోని ముఖ్య నాయకులు, , వైఎస్ఆర్సీపీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పదో తరగతిలో అధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు సన్మానం

**కొవ్వు రు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి అన్నదేవరపేట బి.సి.కాలనీ లో జరిగిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సభలో కొత్త వరవడికి శ్రీకారం చుట్టడం జరిగిందని మానవత అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు. అన్నదేవరపేట హైస్కూల్లో పదవ తరగతి లో 600కు 500 మార్కులు పైగా సాధించిన 23 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పాటించిన బుద్ధిజం గుర్తించేలా గౌతమ బుద్ధుని తో కూడిన ఒక గడియారాలు అందించటం, అంబేద్కర్ జీవిత ఘట్టాలతో కూడిన పోస్టర్ పంపిణీ, అంబేద్కర్ ఆశయ సాధన కోసం పాటించవలసిన 20 సూత్రాలతో కూడిన ఒక పత్రం పంపిణీ జేసి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగడానికి అంబేద్కర్ ఆశయాలు ఎలా ఉపయోగపడతాయో చెప్పి ప్రతిజ్ఞ చేయించడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు 23 మంది విద్యార్థులకు నగదు మరియు బిషప్ విలియమ్స్ ద్వారా బ్యాగులు అందజేయడం విశేషమన్నారు.




# పైడిమెట్ట లో పది విద్యార్థులకు అభినందన కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామానికి చెందిన విద్యావేత్త, సామాజిక సేవా కార్యకర్త, తెలుగుదేశం పార్టీ నాయకులు కొప్పాక జవహర్ విజయానంద కుమార్, తన స్వగృహంలో పైడిమెట్ట లో పది ఫలితాల్లో విజయం సాధించిన 15 మంది విద్యార్థుల కు అభినందన కార్యక్రమం ఏర్పాటుచేశారు. గ్రామ పెద్దలు, తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులను ఆశీర్వదిస్తూ శాలువ, మెమోంటో తో సత్కరించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటిని చేరుకోవాలని సూచించారు. డా జె వి ప్రమోద్ కుమార్ అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమం లో గెడ్డం గణేష్ వ్యాఖ్యతగా వ్యవహరించారు. విద్యార్థులను సన్మానించడం, అభినందించడం అనేది వారిలో ఆత్మవిశ్వాసాని పెంపోందించడానికి ఎంతో దోహద పడుతుంది. కొప్పాక జవహర్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ. మీరందరు బాగా కష్టపడి చదివి అత్యధిక మార్కులు సాదించి గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చారు. చదువు ఏదయినా లక్ష్యంతో చదివితేనే సత్ఫఫలితాలు వస్తాయని, దీనికి మరింత క్రమశిక్షణ తోడైతే సంస్కారం అబ్బుతుందని తెలియపర్చడం జరిగింది. ఆంధ్రప్రదేశ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు. దున్నా దుర్గారావు మాట్లాడుతూ.. రానున్న రోజులలో ఉన్నతమైన చదువులకు మీకు అన్ని విధాలుగా తోడ్పాడుతానని గ్రామం నుండి ఎం.బి.బి.ఎస్, ఇంజనీరింగ్, ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్ విద్యను అభ్యసించాలి అనుకునే విద్యార్థులకు ఆర్థికపరమైన సహయ, సహకారాలు అందిస్తానని హామీ ఇస్తూ,పదవతరగతి పాస్ అయిన పిల్లలను అభినందించడం జరిగింది. విజేత స్కూల్ కరస్పాండెంట్ ప్రమోద్ కుమార్, గెడ్డం గణేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో సేవలందించే విదంగా గ్రామ విద్యార్థులు విద్యను అభ్యసించాలని కోరడమైనది. గ్రామ పెద్దలు పసలపూడి పుష్పరాజ్ పసలపూడి ఆశీర్వాదశీ మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.. కార్యక్రమం లో గ్రామ పెద్దలు జొన్నకూటి శాంసన్, జొన్నకూటి ఏసురత్నం, కొప్పాక రాజు, బి జె పి నాయకులు మల్లిపూడి రాజేష్, కాంగ్రెస్ నాయకులు కొడమంచిలి చంద్ర శేఖర్, నందన ఫౌండేషన్ రమేష్, పల్లికొండ బాలు, సి ఆర్ పి ఎఫ్ జవాను మనెల్లి రామకృష్ణ లు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



# గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డుల్లో కొవ్వూరు చిన్నారుల అద్భుత ప్రతిభ







**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు అంతర్జాతీయ స్థాయిలో కొవ్వూరు పట్టణానికి చెందిన ఇద్దరు చిన్నారులు తమ అసాధారణ ప్రతిభతో ప్రపంచ రికార్డు సృష్టించారు. ప్రతిష్టాత్మక గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్'లో స్థానం సంపాదించి, స్థానికంగానే కాకుండా అంతర్జాతీయంగానూ తెలుగు నేల పేరును మారుమోగించారు. గంటపాటు నిరంతరాయంగా కీబోర్డ్ ప్రదర్శన కొవ్వూరు మండలం వేములూరులోని దీప్తి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుతున్న బయ్యే రమేష్ బాబు, విజయ ప్రశాంతి దంపతుల కుమార్తె నిషి చార్లెట్ (10)కుమారుడు అభినయ్ (9) ఈ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. 2026 ఫిబ్రవరి 2న హైదరాబాద్‌లో గిన్నిస్ రికార్డు ప్రతినిధుల సమక్షంలో అంతర్జాతీయ కీబోర్డ్ వాయిద్య కళాకారుల పోటీలు అత్యంత వైభవంగా జరిగాయి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 22 దేశాల నుండి సుమారు 2 వేల మంది కళాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో, అన్నాచెల్లెళ్లిద్దరూ గంటపాటు నిరంతరాయంగా కీబోర్డ్ వాయించి అందరినీ అబ్బురపరిచారు. ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన 777 మందిని గిన్నిస్ రికార్డుకు ఎంపిక చేయగా, అందులో ఈ కొవ్వూరు చిన్నారులు స్థానం దక్కించుకోవడం విశేషం.

అధికారికంగా సర్టిఫికెట్ల ప్రదానంగిన్నిస్ బుక్ లో స్థానం సాధించిన నిషి చార్లెట్, అభినయ్‌లకు ఈ నెలలో విజయవాడలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో రికార్డు పత్రాలను అందజేశారు. 'హల్లెల్ మ్యూజిక్' పాఠశాల వ్యవస్థాపకులు అగస్టిన్ చేతుల మీదుగా చిన్నారులు తమ గిన్నిస్ రికార్డు సర్టిఫికెట్లను అందుకున్నారు. అంతర్జాతీయ వేదికపై కొవ్వూరు కీర్తి పతాకాన్ని ఎగురవేసిన ఈ విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, మరియు పలువురు ప్రముఖులు అభినందనలతో ముంచెత్తారు. భవిష్యత్తులో వీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# అన్నదేవరపేటలోఘనంగా డా.బి.ఆర్. అంబేడ్కర్ విగ్ర ఆవిష్కరణ

## పదవ తరగతి ప్రతిభావంతులకు సన్మానం, క్రీడా విజేతలకు బహుమతుల ప్రదానం



**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం అన్నదేవరపేటలోని స్థానిక బి.సి. కొత్త కాలనీలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. అన్నదేవరపేట గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకులు రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పిట్టా శీను ఆధ్వర్యంలో అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఆల్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి డా.ఎం.సంతోష్ కుమార్ విగ్రహ దాతగా వ్యవహరించి, ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రముఖ అంబేడ్కర్ వాది పిట్టా శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన కొవ్వూరు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, ఏపీ బిషప్ కౌన్సిల్ వైస్ చైర్మన్ బిషప్ డాక్టర్ గెడ్డం విలియమ్స్, ఎఫ్రాయీము గోబుల్ చారిటబుల్ ట్రస్ట్ ఎండి బిషప్ డాక్టర్ గెడ్డం మనస్సే బాబు అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజంలో ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని పిలుపునిచ్చారు.ప్రతిభావంతులకు ఘన సన్మానం:లిలిఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 500కు పైగా మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన అన్నదేవరపేట విద్యార్థినీ విద్యార్థులను తలారి వెంకట్రావు, ఎఫ్రాయీమ్ ట్రస్ట్, మరియు భీమ్‌రావ్ అంబేడ్కర్ యూత్ సంయుక్త ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. నగదు బ్యాగును మెమొంటోను ను అందజేశారు క్రీడా పోటీలు - బహుమతుల ప్రదానం:లివిగ్రహావిష్కరణను పురస్కరించుకుని యువతకు, మహిళలకు ప్రత్యేకంగా వాలీబాల్ టోర్నమెంట్‌తో పాటు వివిధ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ, సొసైటీ మాజీ అధ్యక్షులు పోసిన శ్రీకృష్ణ దేవరాయలు, ఓఎన్జీసీ రిటైర్డ్ ఉద్యోగి బయ్యే లక్ష్మణరావు, ఇరిగేషన్ ఈ.ఈ నత్తా పరమరాజేశ్వరరావు, ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, మాజీ సర్పంచ్ ఎలిపే రాణి, రాజు, వైఎస్సార్‌సీపీ సీనియర్ దళిత నాయకులు యాళ్ల బాబూరావు, గూడా విజయరాజు, గండి రాంబాబు, ఎస్సై టి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య రక్షణకు హెల్త్ ఇన్సూరెన్సే అండ

## -- మెడికవర్ ఆధ్వర్యంలో హెల్త్‌టాక్, ఉచిత వైద్య శిబిరం

**కరీంనగర్ మే 18 నీలగిరి వార్త**

మనిషి ఒక్కసారి తీవ్ర అనారోగ్యం పాలైతే అప్పటి వరకు దాచుకున్న డబ్బంతా వైద్యానికే ఖర్చవుతుందని, ఇలాంటి పరిస్థితుల్లో మన సేవింగ్స్‌లో కొంత ఖర్చుపెట్టి హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకుంటే మానసిక ప్రశాంతతతో జీవించవచ్చని కరీంనగర్ మెడికవర్ వైద్యులు తెలిపారు. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నగరంలోని వీ--పార్క్ హోటల్‌లో మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో హెల్త్‌టాక్, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ... ఇన్సూరెన్స్ ఉన్న పేషెంట్లకు రోగి ఆర్థిక పరిస్థితిని కాకుండా, అతనికి అవసరమైన వైద్యాన్ని సమయానికి అందించేందుకుని సూచించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో సుమారు 150 మందికి నిపుణులైన వైద్యులు సేవలందించారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ వంటి పరీక్షలు నిర్వహించి తక్షణ రోగ నిర్ధారణ చేశారు. రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆద్వర్యంలో జరిగిన ఈ వైద్య శిభిరం, హెల్త్‌టాక్ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రవికుమార్, డాక్టర్ లోకేష్, డాక్టర్ రాకేష్, డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, డాక్టర్ తాహా, స్టార్ హెల్త్ జోనల్ మేనేజర్ కుమార్ గోపు, డివిజనల్ మేనేజర్ కడార్ల శ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్ మాదాసు సాగర్, హెచ్ఆర్ హరీష్ బండారి, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రవరంలో వడదెబ్బతో మత్స్యకారుడు హన్మాండ్లు మృతి

**అనాథలైన ఇద్దరు కుమార్తెలు!**

**మండుటెండల్లో మత్స్యకారుల బతుకు పోరాటం..**

**వడదెబ్బకు బలియైన తండ్రి శవాన్ని పట్టుకుని ఆడపిల్లల రోదనలు**

**ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్న గ్రామ సర్పంచ్ ఊరాడ్డి సునీత రాజిరెడ్డి**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి


ఆకాశం నుంచి నిప్పులు కురుస్తున్నాయి. భూదేవి అగ్నిగుండంలా మారుతోంది. ఈ చండప్రచండమైన ఎండల్లో సామాన్యుడు ఇల్లు దాటాలంటేనే జంకుతున్నాడు. కానీ, ఆకలి కేకలు వినబడుతుంటే.. ఆ కడుపు నింపుకోవడానికి ఆ మత్స్యకారుడు మండుటెండను సైతం లెక్కచేయలేదు. ఆ శ్రమజీవి నమ్ముకున్న వలే అతనికి మృత్యుపాశమైంది. చేపల వేటకు వెళ్లిన ఓ మత్స్యకారుడు వడదెబ్బకు గురై చెరువు గట్టునే ప్రాణాలు విడిచిన విషాద సంఘటన వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఈ విషాద గాథ ఇలా ఉంది. రుద్రవరం గ్రామానికి చెందిన తునికి హన్మాండ్లు (45) వృత్తిరీత్యా మత్స్యకారుడు. ప్రతిరోజూ లాగే గ్రామంలోని స్థానిక చెరువులో చేపల వేటకు వెళ్లాడు. ఉదయం నుంచి ఎండ తీవ్రత విపరీతంగా ఉన్నప్పటికీ, కుటుంబ పోషణే ధ్యేయంగా అతను నీటిలోకి దిగాడు. ఒకవైపు పైనుంచి సూర్యుడు మంటలు పుట్టిస్తుంటే, మరోవైపు చెరువు నీరు సైతం వేడెక్కి ఆవిర్లు కక్కుతోంది. ఈ క్రమంలో చేపల వేట సాగిస్తుండగా హన్మాండ్లు తీవ్రమైన వడదెబ్బకు గురయ్యాడు. ఒక్కసారిగా శరీరం సహకరించకపోవడంతో ఒడ్డుకు వచ్చేలోపే స్పృహతప్పి పడిపోయాడు. దురదృష్టవశాత్తు అక్కడికక్కడే అతను కన్నుమూశాడు. కాసేపటి తర్వాత గమనించిన తోటి మత్స్యకారులు హన్మాండ్లు మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరయ్యారు. హన్మాండ్లు మరణంతో అతని కుటుంబం రోడ్డున పడింది. మృతునికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉంటూ, రెక్కాడితే గాని డొక్కాడని ఆ పేద కుటుంబాన్ని సాకుతున్న తండ్రి ఇక లేడనే నిజాన్ని ఆ పిల్లలు జీర్ణించుకోలేకపోతున్నారు. తండ్రి శవాన్ని పట్టుకుని ఆ ఇద్దరు ఆడపిల్లలు చేస్తున్న రోదనలు గ్రామంలో ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించాయి. "మాకు ఇక ఎవరున్నారు నాన్న.." అంటూ వారు పడుతున్న ఆవేదన వర్ణనాతీతం. ఈ సంఘటన కేవలం ఒక వ్యక్తి మరణం కాదు.. వేసవి కాలంలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న స్థితికి అద్దం పడుతోంది. ఎండలు ముదురుతుంటే సాధారణ ప్రజలు ఇళ్లకే పరిమితమవుతారు. కానీ, మత్స్యకారుల జీవితం అలా కాదు. నీళ్లతోనే వారి బంధం.. ఎండలోనే వారి శ్రమ. ఎండల తీవ్రతకు చెరువుల్లో నీరు త్వరగా ఆవిరైపోతోంది. నీటి మట్టాలు తగ్గి, వేడి పెరగడంతో చేపలు పట్టడం మరింత శ్రమతో కూడుకున్న పనిగా మారింది. నెత్తిన సూర్యుడు మాడు పగులుతున్నా, కాళ్లు కాలే ఇసుక తిన్నెల్లో నడుస్తూ, గంటల తరబడి వేడి నీటిలో నిలబడి వలలు విసరాల్సి వస్తోంది. ఈ క్రమంలోనే ఎంతోమంది మత్స్యకారులు డిహైడ్రేషన్, వడదెబ్బ బారిన పడుతున్నారు. రోజు పొద్దున లేస్తే చెరువు గట్టుకు వెళ్లే మత్స్యకారుడికి ఎలాంటి బీమా రక్షణ గానీ, ఆరోగ్య భద్రత గానీ ఉండటం లేదు. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ఆ కుటుంబాలు పూర్తిగా వీధిన పడుతున్నాయి.హన్మాండ్లు మృతి చెందిన విషయం తెల్సి రుద్రవరం గ్రామ సర్పంచ్ ఊరాడి సునీత రాజిరెడ్డి తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మత్స్యకారుల జీవితాలు అత్యంత దయనీయంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండ తీవ్రతకు తాళలేక, కేవలం కుటుంబ పోషణ కోసం చెరువుకు వెళ్లిన మత్స్యకారుడు హన్మాండ్లు వడదెబ్బతో చనిపోవడం అత్యంత బాధాకరం అన్నారు. ఇద్దరు ఆడపిల్లలు ఉన్న ఆ పేద కుటుంబానికి ఇప్పుడు దిక్కులేకుండా పోయిందని, ప్రభుత్వం స్పందించి, మత్స్యకార సంక్షేమ నిధుల నుంచి ఆ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అనాథలైన ఆ ఇద్దరు కుమార్తెల చదువుకు, భవిష్యత్తుకు భరోసా కల్పించాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. హన్మాండ్లు మృతితో రుద్రవరం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.



# శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో వేసవి సెలవులు మరియు సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ భారీగా నెలకొంది."కోరిన కోర్కెలను కొంగు బంగారంగా తీర్చే రాజన్న--భీమన్న" అనే విశ్వాసంతో తెలంగాణ నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు ఆలయానికి తరలివచ్చారు. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవస్థానం సరస్వతి నది అంత్య పుష్కరాలు, సమ్మక్క సారలమ్మ జాతర, అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం మరియు శ్రీశైలం దేవస్థానం వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లే ముందు వేములవాడకు వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న ఆనవాయితీగా భక్తులు భావిస్తున్నారు.ఉద్యోగాలు, విదేశీ అవకాశాలు, సంతానప్రాప్తి, నూతన దంపతుల శుభజీవితం, కుటుంబ సౌఖ్యం వంటి కోరికలు స్వామివారిని ప్రార్థిస్తే నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. కోరికలు తీరిన అనంతరం భక్తులు తలనీలాలు, కోడెమొక్కులు, రుద్రాభిషేకాలు, అన్నపూజలు, నిత్య కళ్యాణాలు, చండీ హోమాలు, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు, మహాలింగార్చనలు, ఆకుల పూజలు తదితర మొక్కులు చెల్లిస్తున్నారు. అలాగే స్వామివారిపై విశ్వాసమున్న భక్తులు ఆలయ నిర్మాణం మరియు అభివృద్ధికి తమ వంతు సహాయంగా విరాళాలు కూడా సమర్పిస్తున్నారు.భక్తులు స్వామివారికి తులాభారంగా బెల్లం, చక్కెర మరియు ఇతర నైవేద్యాలను సమర్పిస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు. ఆలయానికి వచ్చిన భక్తుల కోసం నిత్య అన్నదాన సత్రంలో ఉదయం 6 గంటల నుండి 10:30 గంటల వరకు అన్నసత్ర టికెట్లు ఆలయ ప్రచార శాఖలో అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. స్వామివారి నివేదన అనంతరం నిత్య అన్నప్రసాద వితరణ కొనసాగుతోంది.సోమవారం సందర్భంగా భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి ఆలయంలో క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించారు. అతి శీఘ్ర దర్శనం, శీఘ్ర దర్శనం, ఉచిత దర్శనం, అభిషేక టికెట్ల కౌంటర్లు, అద్దె కోడెల విభాగం తదితర ప్రాంతాలను స్వయంగా పరిశీలించి భక్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డీఈఓ భాస్కర శర్మ, ఆలయ ఏఈఓ జి. శ్రావణ్, ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.









# బండిపై భగ్గుమన్న బిఆర్ఎస్

## బండి సంజయ్ వెంటనే తన మంత్రి పదవికి, ఎంపీ పదవికి రాజీనామా చేయాలి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కాంగ్రెస్, బిజెపి పార్టీలు కలిసి... బండి సాయి భగిరథ్ ను కాపాడాలని చూస్తున్నాయి...మైనర్ బాలికకు తగిన న్యాయం చేయాలని డిమాండ్తెలంగాణ చౌక్ లో ప్లకార్డ్స్ తో నిరసన తెలిపిన పార్టీ శ్రేణులుబిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాల మేరకు పార్టీ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో బీఆర్ఎస్ పట్టణ, అర్బన్, రూరల్, కోనరావుపేట మండలాల పార్టీ శ్రేణులు అందరూ కలిసి ధర్నా నిర్వహించారు. మైనర్ బాలికను అత్యాచారం చేసిన బండి సాయి భగీరథ్ కు శిక్ష పడాలంటే కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ ను కేంద్ర ప్రభుత్వం వెంటనే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు .. రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. బండి సంజయ్ రాజీనామా చెయ్ అంటూ.... ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండి సాయి భగీరథ్ ఒక మైనర్ బాలిక పై అత్యాచారం చేసి చట్టానికి దొరకకుండా 8 రోజులపాటు పరార్ లో ఉండి... లొంగిపోయాడని అన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కొడుకుగా ఉన్న బండి సాయి భగీరథ్ ను చట్టం శిక్షించాలని డిమాండ్ చేశారు. బండి సాయి భగీరథ్ కు శిక్ష పడాలంటే తండ్రి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను వెంటనే కేంద్ర ప్రభుత్వం తన మంత్రి పదవి నుండి తొలగించి బర్తరఫ్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బేటి బచావో- బేటి పడావో అన్న నినాదాన్ని కాపాడాల్సిన బాధ్యత బండి సంజయ్ పై లేదా అని ప్రశ్నించారు.తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్, బీజేపీపార్టీ లు కలిసి పనిచేస్తున్నాయని, బండి సంజయ్ కొడుకు కేసు విషయంలో తేటతెల్లం అయిందన్నారు. వెంటనే బండి సంజయ్ ను మంత్రి ,ఎంపీ పదవుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు ఈ నిరసన కార్యక్రమంలో వేములవాడ పట్టణ సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, అర్బన్ మండల సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, ప్యాక్స్ చైర్మన్ రామ్మోహన్ రావు, రూరల్ మండల అధ్యక్షులు గోసుకుల రవి, నాయకులు మ్యాకల రవి, కోనరావుపేట మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య మండలాల సర్పంచులు మాజీ కౌన్సిలర్లు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# డాక్యుమెంట్ రైటర్స్ నూతన అధ్యక్షుడిగా పంపరి నాగరాజు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ డాక్యుమెంట్ రైటర్స్ సంఘం నూతన అధ్యక్షుడిగా పంపరి నాగరాజును సంఘ సభ్యులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ డాక్యుమెంట్ రైటర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. రైటర్స్ వృత్తికి గౌరవం పెరగడంతో పాటు, కార్యాలయాల్లో ఎదురయ్యే ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. సంఘ సభ్యుల ఐక్యతతో డాక్యుమెంట్ రైటర్స్ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు, పలువురు ప్రజా ప్రతినిధులు, మిత్రులు, శ్రేయోభిలాషులు నాగరాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కార్యవర్గం అధ్యక్షుడు పంపరి నాగరాజు ఉపాధ్యక్షులు: సోమినేని మహేష్, నేరెళ్ల రమేష్ ప్రధాన కార్యదర్శి: పలమారి అనిల్ యాదవ్,సంయుక్త కార్యదర్శి: కొమ్మనపల్లి రాజశేఖర్ క్యాషియర్ తోట క్రాంతిక్రీడల కార్యదర్శి: గాజుల నరేష్
కార్యవర్గ సభ్యులు: జోగం శరత్ అద్దంకి రాకేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# కోటగిరి శ్రీచౌడేశ్వరి ఆలయంలో జేష్ట అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు.

కోటగిరి, మే 17, నీలగిరి వార్త ప్రతినిధి.

కోటగిరి మండల కేంద్రంలో శ్రీ చౌడేశ్వరి మాత ఆలయంలో జేష్ట అమావాస్య రోజు సందర్భంగా రాత్రిపూట అమ్మవారిని తీసుకొని ఊరు చివరన శ్రీ రామలింగాల వద్ద వెళ్లి అక్కడ శనివారం రాత్రి శివపార్వతుల కళ్యాణం జరిపి రాత్రి 12 గంటలకు తిరిగి శ్రీ చాముండేశ్వరి ఆలయానికి వచ్చి ఘనంగా పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం శ్రీ రామలింగ చౌడేశ్వరి ఆలయంలో ఆదివారం రోజు న ఉదయం అమ్మవారి ఆలయంలో నూతన వస్త్రాలు ఆభరణాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించినారు దేవాంగ సంఘ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది సోమవారం నాడు కూడా అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాంగ సంఘం అధ్యక్షులు కొండలవాడి విష్ణు, బ్రహ్మం, వారి ఆధ్వర్యంలో మూడు రోజుల అమ్మవారి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు చాముండేశ్వరి అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ మంచి కలగాలని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్, గ్రామ పెద్దలు తేల రవికుమార్, మాజీ ఎంపీటీసీ గంగాధర్ దేశాయ్, దేవాంగ కుల సంఘ సభ్యులు ఆర్ అండ్ బి డి ఈ అదిలాబాద్ ప్రవీణ్ కుమార్, వడ్డే గంగారాం, వడ్డే దత్తు, వడ్డే నర్సింలు, దాబా శ్రీనివాస్, దాబా నాగభూషణం, దాబా రమేష్, కుల సంఘ సభ్యులు సంఘం అధ్యక్షులు కొండలవాడి విష్ణు, బ్రహ్మం, వడ్డ గణేష్, వడ్డే వినయ్, కుల సంఘ సభ్యులు అందరూ పిల్లలు సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు అనంతరం ముత్తైదులు ఆడపడుచులతో అమ్మవారికి గాజులతో అలంకరించి మూడు రోజుల అమ్మవారి పండగను ఘనంగా నిర్వహించారు.



# వరంగల్ పోలీసుల వినూత్న చర్య.

## రౌడీషీటర్లతో రోడ్డుపై కవాతు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

సబ్ డివిజన్ లోని ?అజాం జాహి మిల్స్ కాలనీ ఠాణా నుంచి ఖిలా వరంగల్ తహసీల్దార్ ఆఫీస్ వరకు నడక మండుటెండలో రౌడీషీటర్లను నడిపించుకుంటూ తీసుకెళ్లిన సీఐ రమేష్, ఎస్సైలు.?ఖిలా వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ ఎదుట రౌడీషీటర్ల బైండోవర్ ?ముందు పోలీసులు, వెనుక జీపులు మధ్యలో రౌడీషీటర్ల మార్చ్.?నేరస్తులకు వణుకు పుట్టించేలా కనీవినీ ఎరుగని రీతిలో పోలీసుల యాక్షన్.



# ప్రజాపాలన,ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో 2కే రన్..

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి లో 2కే రన్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన,ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో 2కే రన్ కార్యక్రమం జరిగింది. 2కే రన్ లో అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు,యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 99 రోజుల పాటు జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రతి రోజు ఒక కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్వో రామ్ ప్రసాద్,ఎస్సై సంతోష్, ఎమ్ఈవో చలపతిరావు, మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,సర్పంచ్ శీలం వెంకట లక్ష్మి, ఉప సర్పంచ్ మద్దినేని మహేష్ వార్డు నెంబర్లు సామాల కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు




# ఉర్స్ జాగీర్‌లో వక్ఫ్ భూములను పరిరక్షించాలి.

## మైనారిటీ నాయకుల డిమాండ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**


ఖిలా వరంగల్ మండల పరిధిలోని ఉర్స్ జాగీర్ గ్రామంలో వక్ఫ్ భూములను పరిరక్షించాలని అక్రమ నిర్మాణాలు,ఆక్రమణలు ఆపాలని మహమ్మద్ అలీ, మహమ్మద్ రఫిక్, మహమ్మద్ జైనాలాబీదిన్ డిమాండ్ చేశారు. సోమవారం దర్గా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ "హజ్రత్ జిందా బిక్కన్ దర్వేష్ దర్గా మరియు మస్జిద్"కు చెందిన సర్వే నంబర్లు 273, 274, 275, 276లో సుమారు 17 ఎకరాలు 5 గుంటల భూమి అధికారికంగా వక్ఫ్ ఆస్తిగా గెజిట్‌లో నమోదై ఉన్నట్లు తెలిపారు. కొందరు వ్యక్తులు ఆ భూములను అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడమే కాకుండా వెంచర్లుగా మార్చి విక్రయాలు జరిపినట్లు తెలిపారు.

ఈ సర్వే నంబర్లలో మార్పులు చేసి రిజిస్ట్రేషన్లు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ అంశాన్ని రెవెన్యూ శాఖతో పాటు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, సంబంధిత భూములు వక్ఫ్ బోర్డు ఆస్తులేనని పత్రాల ఆధారంగా నిర్ధారణ అయినట్లు తెలిపారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఇప్పటికే సంబంధిత అధికారులకు సమాచారం అందినట్లు తెలిపారు. అక్రమ నిర్మాణాలను నిలిపివేయడం, అనుమతులను రద్దు చేయడం, వక్ఫ్ చట్టం–1995 సెక్షన్ 52–ఏ కింద కేసులు నమోదు చేయాలని కోరారు. ఈ సమావేశం లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహమ్మద్ అమీర్, మహమ్మద్ అలీ పాషా ఖాద్రీ, మొహమ్మద్ రియాజ్ అబ్దుల్ రెహమాన్, యూసుఫ్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.




# టి .కె.ఎస్ రాష్ట్ర కార్యదర్శిగా పైడిపాల రవి నియామకం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**




సోమవారం వరంగల్ జిల్లా చెందిన పైడిపాల రవిని తెలంగాణ రాష్ట్ర కుమ్మరుల సంఘం నూతన కమిటీలో ప్రాధాన్యత తెలంగాణ కుమ్మర్ల సంఘం 1355/2007 జిల్లా నియోజకవర్గం రాష్ట్ర కమిటీ అవకాశం కల్పిస్తానన్న శ్రీ ఆకారపు మోహన్ ఆదేశాల మేరకు సోమవారం వరంగల్ జిల్లా నుండి పైడిపాల రవిని రాష్ట్ర కార్యదర్శిగా ప్రకటించారు. ఈ సందర్భంగా పైడిపాల రవి మాట్లాడుతూ నా పై నమ్మకంతో నియమించినందుకు రాష్ట్ర కమిటీ సభ్యులందరికి ఆకారపు మోహన్ కి పేరుపేరునా సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో గ్రామ కమిటీలు మండల కమిటీలు పూర్తి చేస్తామని రాష్ట్ర కన్వీనర్ఏనుగుతల యాదగిరి, రాష్ట్ర కోకన్వీనర్ అమరవాది సారంగపాణి,రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ కొన్నే సిద్దయ్య తెలిపారు.

# ఖమ్మం జర్నలిస్టుల ఇంటి కల. జూన్ 2తో నెరవేరుతుందా

**టి. సంతోష్ చక్రవర్తి, టిడబ్ల్యూజేఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు**



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, మే 18:**

ప్రజల హక్కుల కోసం నిరంతరం కలం పట్టే జర్నలిస్టులు నేడు తమ ఇంటి హక్కు కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని టిడబ్ల్యూజేఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తి ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదంతో ఖమ్మం జర్నలిస్టుల కోసం 23 ఎకరాల 2 కుంటల భూమిని కేటాయించినప్పటికీ, ఇప్పటికీ ఆ ప్రక్రియ అమలులోకి రాకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించిన ఖమ్మం జర్నలిస్టులు నేడు అద్దె ఇళ్లలో జీవిస్తూ తమకోసం కనీస గృహ భద్రత కోసం ఎదురుచూడటం దురదృష్టకరమన్నారు. ఇటీవల ప్రభుత్వం జూన్ 2లోపు జర్నలిస్టులకు తీపి కబురు అందిస్తామని ప్రకటించడం రాష్ట్రవ్యాప్తంగా ఆశలు పెంచిందని, అయితే ఖమ్మం జర్నలిస్టుల కోసం ఇప్పటికే ఆమోదం పొందిన భూమి అంశంపై మాత్రం స్పష్టత లేకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఇప్పటికే నిర్ణయం తీసుకున్న అంశాన్ని అమలు చేయకుండా కొత్త హామీలు ఇవ్వడం జర్నలిస్టుల్లో అయోమయాన్ని మరింత పెంచుతోందన్నారు. ప్రజల ఇళ్ల సమస్యలను వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులకు తమకోసం మాత్రం న్యాయం జరగకపోవడం ఆవేదన కలిగిస్తోందని పేర్కొన్నారు. కొన్ని జర్నలిస్టు సంఘాలు హౌసింగ్ సొసైటీ ద్వారా స్థలాలు సాధ్యం కావని చెబుతుండగా, మరికొన్ని సంఘాలు ఏదో ఒక కోటా కింద అయినా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకోవడం విచారకర మన్నారు. అక్రిడేషన్ల పేరుతో అసలు పోరాటమైన గృహ హక్కుల అంశాన్ని పక్కనపెట్టి, కార్డుల కోసం జర్నలిస్టులు ఎదురుచూడాల్సిన పరిస్థితి తీసుకువచ్చారని విమర్శించారు. ప్రజల హక్కుల కోసం ప్రభుత్వాలను ప్రశ్నించే జర్నలిస్టులు, తమ హక్కు విషయంలో మాత్రం ఎందుకు యాచించాల్సి వస్తోందనే ప్రశ్న ఇప్పుడు జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోందన్నారు. ఖమ్మం జిల్లా పోరాటాల చరిత్ర కలిగిన నేల అని, హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలకు ఈ జిల్లా సాక్ష్యమైందని గుర్తుచేశారు. ఇప్పుడు జర్నలిస్టుల గృహ హక్కుల అంశం కూడా అదే స్థాయి ఉద్యమంగా మారే పరిస్థితి కనిపిస్తోందన్నారు. ఇప్పటికే ఆమోదం పొందిన 23 ఎకరాల భూమిని వెంటనే జర్నలిస్టులకు కేటాయించాలని, సంఘాలు వ్యక్తిగత భేదాలు పక్కనబెట్టి ఒకే వేదికపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని టి. సంతోష్ చక్రవర్తి పేర్కొన్నారు.

# ఉచిత మెగా ఆర్థోపెడిక్ క్యాంప్ విజయవంతం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వాసవిక్లబ్ వరంగల్ సెంట్రల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ శ్రీకర హాస్పిటల్ రోబోటిక్, కీలు మార్పిడి శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ అన్వేష్ గౌడ్ నేతృత్వంలో వరంగల్ బట్టల బజారులోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు 125 మందికి ఉచిత కన్సల్టేషన్ తో పాటు బిఎండి పరీక్షలు ఉచితంగా నిర్వహించినట్లు వైద్య శిబిరం కన్వీనర్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ దివ్వెల పూర్ణచందర్ తెలిపారు. క్యాంపు విజయవంతానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ ఆయన పేరు పేరునా ధన్యవాదాలు తెలియచేశారు. హెల్త్ క్యాంపుకు హాజరైన 125 మందికి రూ.5 లక్షల విలువైన బిఎండి టెస్టులు ఉచితంగా చేయించామని, అవసరమైన వారికి వైద్యులు సలహాలు, సూచనలు అందచేశారని వాసవిక్లబ్ సెంట్రల్ అధ్యక్షులు వంగాల శ్రీధర్ బాబు తెలిపారు. ఈసందర్భంగా గవర్నర్ అఫీసియల్ విజిట్ నిర్వహించి గవర్నర్ మంచాల విజయ్ కుమార్ ని సన్మానించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవనీత్, డాక్టర్ బానోతు రాము, శ్రీకర ఎజిఎం డి.రాము, క్లబ్ సెక్రెటరీ చెల్పూరు హేముచందర్, జడ్.సి అనంతుల కుమారస్వామి, క్లబ్ ప్రతినిధులు పాల సత్యనారాయణ, ఉప్పుల మల్లికార్జున్, పుల్లూరు కిశోర్, గుముడవెల్లి సత్యనారాయణ, యాద శ్రీనివాస్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.






# 23 వరకు ఆర్ట్స్ కళాశాలలో సెల్ఫ్ రిపోర్టింగ్ సమర్పించాలి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన డిగ్రీ ప్రవేశాలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. దోస్త్ అడ్మిషన్ ప్రక్రియలో భాగంగా మొదటి దఫా( ఫేస్)లో బీఏ, బీకాం, బీఎస్సీ, బీఏ ఆనర్స్, బీఏ జర్నలిజం తదితర కోర్సుల్లో మొత్తం 1225 మంది విద్యార్థులు చేరిక కోసం దరఖాస్తు చేసుకున్నారని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొదటి ఫేస్‌లో సీట్లు పొందిన విద్యార్థులు ఈనెల 23వ తేదీ లోపు ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేయాలని ప్రిన్సిపల్ సూచించారు. సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేసిన విద్యార్థులకే అడ్మిషన్ ప్రక్రియ పూర్తయినట్లుగా పరిగణిస్తామని తెలిపారు. రెండవ ఫేస్ అడ్మిషన్ల ప్రక్రియ ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభమైందని, 25వ తేదీ వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే మొదటి ఫేస్‌లో ఎంపికైన విద్యార్థులు ఆలస్యం చేయకుండా వెంటనే సెల్ఫ్ రిపోర్టింగ్ సమర్పించాలని సూచించారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే ఉద్యోగ కల్పన ఆధారిత కోర్సులు అధికంగా అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు తగిన కోర్సులను ఎంపిక చేసుకొని చేరాలని ప్రొఫెసర్ జ్యోతి విజ్ఞప్తి చేశారు. కళాశాలలో నాణ్యమైన విద్యతో పాటు అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, ఆధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు, వివిధ క్రీడా పోటీలు కళాశాలలో నిరంతరం నిర్వహించబడతాయని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో కళాశాలలో ప్రత్యేక ఉద్యోగ కల్పన కేంద్రం పనిచేస్తోందని, ఆ కేంద్రం ద్వారా ప్రముఖ సంస్థల్లో ప్లేస్మెంట్ అవకాశాలు కల్పిస్తున్నట్లు ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు.




# అనుమతి లేకుండా చెట్ల కొమ్మలు తొలగిస్తే కఠిన చర్యలు తప్పవు.

## వాల్టా చట్టం ప్రకారం రూ.30 వేల జరిమానా విధింపు.

## జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ఇంచార్జ్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయి ఆదేశాలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హన్మకొండ ఎన్‌జీఓస్ కాలనీలోని సుమంగలి ఫంక్షన్ హాల్ పరిసర ప్రాంతంలో అనుమతి లేకుండా ఇంటి ముందు ఉన్న చెట్ల కొమ్మలను తొలగించిన ఘటనను హనుమకొండ జిల్లా కలెక్టర్ జీడబ్ల్యూఎంసీ ఇంచార్జ్ కమిషనర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయి తీవ్రంగా పరిగణించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా నగరంలోని చెట్ల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్, అనుమతి లేకుండా చెట్లను నరికివేయడం లేదా కొమ్మలను తొలగించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. , సంబంధిత వ్యక్తిపై వాల్టా చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జీడబ్ల్యూఎంసీ హార్టికల్చర్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దీంతో అనుమతి లేకుండా చెట్ల కొమ్మలను తొలగించిన వ్యక్తిపై చెట్టుకు రూ.5 వేల చొప్పున మొత్తం రూ.30 వేల జరిమానా విధించినట్లు హార్టికల్చర్ అధికారి రమేష్ తెలిపారు. నగర హరితాభివృద్ధి, పర్యావరణ సమతుల్యత పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు చెట్లను సంరక్షించాలని, చెట్ల తొలగింపులు లేదా కొమ్మల కత్తిరింపులకు సంబంధిత అధికారుల ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.




Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## కోటగిరి గ్రామానికి చెందిన ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి పదవ తరగతిలో మండల టాపర్ విద్యార్థినికి సన్మానం.

**కోటగిరి, మే 18, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండల కేంద్రానికి చెందిన శ్రీ ప్రియ తండ్రి శివ కుమార్ ఎం బి బిఎస్ కోర్సులో టాపర్ గా రావడంతో ఆమెను పదవ తరగతి పరీక్ష లో కోటగిరి మండల టాపర్ గా యశశ్రీ హై స్కూల్ కు చెందిన హంతుల్లా హతిక్యు జబ్బర్ సింగ్ కోటగిరి గ్రామ సర్పంచ్ , ఉప సర్పంచ్ బర్ల మధుకర్ , కార్యదర్శి మరియు వార్డ్ సభ్యులు గ్రామ పంచాయతీ లో వారికి శాలువాలు పూల మాలలు వేసి ఘనంగా సన్మానించి స్వీట్లు పంచిపెట్టారు. కోటగిరి మంచి పేరు ప్రతిష్ఠలు తేవాలని సర్పంచ్ వారికి తెలియ జేశారు.



## కార్మికుల హక్కుల దిక్సూచి ఐ.ఎన్.టి.యు.సి..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ వేదికగా సోమవారం నిర్వహించిన సమావేశంలో యూనియన్ నేతలు కాంపల్లి సమ్మయ్య, దేవి భూమయ్య, నరేందర్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల దిక్సూచి ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ అన్నారు. సింగరేణి సంస్థలో నూతన గనులు రాకపోవడంతో ప్రస్తుతం ఉన్న కార్మికుల సంఖ్య అధికంగా ఉందని తప్పుడు ప్రచారం జరుగుతోందని అన్నారు. కార్మికుల పక్షపాతి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతన సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్ పలుమార్లు సింగరేణి అధికారులను అలాగే ప్రజాప్రతినిధులను కలుస్తు కార్మికుల హక్కుల కోసం తన గళం వినిపించడం జరుగుతుందని అన్నారు. కేసీఆర్ పాలనలో గనులు వస్తే రాష్ట్ర ఏర్పాటు సమయంలో ఉన్న 65000 కార్మికుల సంఖ్య ఇప్పుడు ఎందుకు తగ్గుముఖం పట్టిందని ప్రశ్నించారు. సింగరేణి కార్మికుల తో పాటుగా కాంట్రాక్ట్ కార్మికుల హక్కులకు అండగా నిలబడి ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు బరోసా ఇస్తుంది తమ యూనియన్ అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు 5000 రూపాయలు ఇప్పించిన ఘనత తమ యూనియన్ కు సొంతం అన్నారు. మంత్రి వివేక్ తో కలిసి తాము వేదిక పంచుకోవడం జీర్ణించుకోలేక తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కార్మికుల హక్కుల కోసం ఎవరితోనైనా కలిసి పనిచేస్తామని తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని అన్నారు. రాబోయే రోజుల్లో ఐ.ఎన్.టి.యు.సి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో ఐ.ఎన్.టి.యు.సి నిరంతరం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని తెలిపారు. సంబంధిత అధికారులు, మంత్రులను ఎప్పటికప్పుడు కలిసి కార్మికుల సమస్యలను వివరించామని చెప్పారు. వచ్చే నెల జూన్‌లో 300కు పైగా డిపెండెంట్ ఉద్యోగాల అపాయింట్‌మెంట్ లెటర్లు వారి ఇళ్లకు చేరనున్నాయని వెల్లడించారు. ఈ సమావేశంలో యూనియన్ నేతలు పి.వెంకటస్వామి, ఆర్. శ్రీనివాస్, కే.ఓదెలు, డి. చంద్రశేఖర్, డి బిక్షపతి, ఆంజనేయులు, సధ్యయ్య, తిరుపతి, రాములు తదితరులు పాల్గొన్నారు..



## నిబద్ధత, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి – జిఎం రాధాకృష్ణ..





**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలో సోమవారం మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనే ధ్యేయంగా ఉద్యోగులు పునరంకితం కావలని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అన్నారు. ఈ సమావేశంలో జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి) డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు, సంస్థ వ్యాప్తంగా అన్ని ఏరియాలలో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్ష సమావేశాలను నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ఇందులో భాగంగా మందమర్రి ఏరియా పరిధిలోని రామకృష్ణాపూర్ సీ.హెచ్.పీ, ఏరియా వర్క్ షాప్, ఏరియా స్టోర్స్ లలో మొదటి షిఫ్ట్ ఉద్యోగులతో ప్రత్యేక మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ గనులలో అత్యాధునిక యంత్రాల సరైన వినియోగం, ఉత్పాదకత పెంపుదల, సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల కొరకు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు మరియు ఆర్థిక (ఫైనాన్స్) సంబంధిత విషయాలను అధికారులు కార్మికులకు విపులంగా వివరించారు. అదేవిధంగా కంపెనీ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు, రాబోయే రోజుల్లో ఎదుర్కోబోయే సవాళ్లు మరియు వాటిని అధిగమించి నిర్దేశిత లక్ష్యాలను ఎలా చేరుకోవాలో చర్చించారు. గని ఉద్యోగులు యాజమాన్యం సూచించిన సలహాలు, సూచనలను నిరంతరం పాటించడం ద్వారా ఉత్పత్తి, ఉత్పాదకతను మరింత పెంచ వచ్చని అధికారులు పేర్కొన్నారు. ఉద్యోగులందరూ పూర్తి నిబద్ధతతో, క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సకాలంలో నిర్వర్తించడం మరియు పనితనాన్ని మెరుగుపరుచుకోవడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించగలమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు జీఎం జి.ఎల్. ప్రసాద్, ఏఐటీయూసీ నాయకులు ఇప్పకాయల లింగయ్య, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జ, ఏజీఎం ఎఫ్ అండ్ ఏ ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్, డీజీఎం పర్సనల్ సి.హెచ్. అశోక్, డీ.జీ.ఎం ఐ.ఈ.డీ కె. కిరణ్ కుమార్, ఐటీ డిప్యూటీ మేనేజర్ రవి, ప్రదీప్, చంద్రమౌళి, శ్యామ్ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కమిషనర్ జి.లోకేష్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

**పాలకవర్గం, ప్రజలు, అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయాలని సూచన**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ మున్సిపల్ నూతన కమిషనర్‌గా జి. లోకేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన వేములవాడ మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజును వారి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్‌కు ఛైర్మన్ పుల్కం రాజు స్వాగతం పలికి అభినందించారు. అనంతరం కమిషనర్ లోకేష్ ఛైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ... దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు పాలకవర్గం, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, పారిశుద్ధ్య నిర్వహణకు, తాగునీటి సరఫరాకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్‌కు సూచించారు. నిత్యం వేలాది మంది భక్తులు వచ్చే పుణ్యక్షేత్రం కావడంతో భక్తులకు, స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కోరారు. వేములవాడ అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని ఛైర్మన్ స్పష్టం చేశారు.

అనంతరం నూతన కమిషనర్ జి. లోకేష్ మాట్లాడుతూ... వేములవాడ మున్సిపాలిటీ కమిషనర్‌గాబాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. పట్టణ మున్సిపల్ పాలకవర్గ సహకారంతో, కౌన్సిలర్లు, అధికారుల సమన్వయంతో వేములవాడ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు మున్సిపల్ సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందిస్తామని, పట్టణంలో నెలకొన్న ప్రధాన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కామారెడ్డిలో భారీ చోరీ కేసు ఛేదించిన పోలీసులు

**అంతర్రాష్ట్ర హిస్టరీ షీటర్ అరెస్ట్ & రిమాండ్ కు తరలింపు**

**తెలుగు రాష్ట్రాల్లో 32 కేసుల్లో నిందితుడైన ఠాకూర్ జగన్ సింగ్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడమే ధ్యేయంగా, అహోరాత్రులు శ్రమిస్తున్న కామారెడ్డి జిల్లా పోలీసులు.. టెక్నాలజీని, వృత్తి నైపుణ్యాన్ని జోడించి రూ. 42.50 లక్షల భారీ చోరీ కేసును ఛేదించి తమ నిబద్ధతను చాటుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో 32 ఆస్తి నేరాలతో ప్రజలను బయాందోళనలకు గురిచేసిన అంతర్రాష్ట్ర మోస్ట్ వాంటెడ్ హిస్టరీ షీటర్ 'డీజే డానీ' అలియాస్ ఠాకూర్ జగన్ సింగ్ ఆటకట్టించి, రికార్డు స్థాయిలో 145 గ్రాముల బంగారం, 5.700 కిలోల వెండిని స్వాధీనం చేసుకున్నారు. నేర రహిత సమాజ స్థాపనలో పోలీసుల అప్రమత్తత ఎంత ముఖ్యమో, ఇళ్ల భద్రత విషయంలో ప్రజలు కల్పించుకునే స్వీయ నిఘా, పోలీసులకు అందించే సహకారం అంతే కీలకమని ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ స్పష్టం చేశారు.

ఫిర్యాదుదారుడు అడ్డగుల్ల బాలకృష్ణ (60), కామారెడ్డి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న శ్రీ సాయి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్నారు. 11-04-2026 తేదీన ఉదయం వైద్య పరీక్షల నిమిత్తం తన భార్యతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లి, ఆలస్యమవడంతో రాత్రి అక్కడే బస చేశారు. మరుసటి రోజు ఉదయం అపార్ట్‌మెంట్ వాచ్‌మన్ ఫోన్ చేసి ఫ్లాట్ తాళం పగులగొట్టబడినట్లు తెలియజేయడంతో వెంటనే ఇంటికి చేరుకున్నారు. ఇంటిని పరిశీలించగా గదిలో వస్తువులన్నీ చిందరవందరగా ఉండి, అల్మారాలో భద్రపరిచిన 333 గ్రాముల బంగారు ఆభరణాలు, 10.290 కిలోల వెండి వస్తువులు, రూ.1,00,000 నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. ఈ మేరకు కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ఈ కేసును అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్న కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ పర్యవేక్షణలో కామారెడ్డి టౌన్ సీఐ నరహరి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రామన్, సీసీఎస్ ఎస్ఐ, టౌన్ ఎస్ఐలు మరియు సిబ్బందితో కలిసి నాలుగు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి విస్తృత స్థాయిలో దర్యాప్తు చేపట్టారు.సంఘటనా స్థల పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరా ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానితుల కదలికలు, ప్రయాణ వివరాలు, సాంకేతిక ఆధారాలు, పాత నేరస్తుల వివరాలు మరియు ఇతర ఇంటెలిజెన్స్ సమాచారాన్ని విశ్లేషించిన పోలీసులు ఈ చోరీ కేసులో ఓ హిస్టరీ షీటర్ ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు. దర్యాప్తు క్రమంలో నిందితుడు కామారెడ్డి, హైదరాబాద్, కరీంనగర్, గోవా, ముంబై, బెంగళూరు తదితర ప్రాంతాల్లో సంచరిస్తూ, తాళం వేసి ఉన్న ఇళ్లను ముందుగా రెక్కీ నిర్వహించి అదనుచూసి తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్నట్లు తేలింది.సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడు దొంగిలించిన బంగారు ఆభరణాలను విక్రయించేందుకు హైదరాబాద్ నుండి ముంబైకి ప్రైవేట్ బస్సులో వెళ్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు కామారెడ్డి టౌన్ పోలీసులు మరియు సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా చర్యలు చేపట్టి, జాతీయ రహదారిపై చాకచక్యంగా నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు తన పేరు ఠాకూర్ జగన్ సింగ్ ఏ దినేష్ సింగ్ ఏ ఐజీ డానీ ఏ దినేష్ రాజ్ పురోహిత్, తండ్రి బసంత్ సింగ్, వయస్సు 30 సం.లు, అశోక్ నగర్ కాలనీ, కరీంనగర్ నివాసి అని తెలిపాడు. విచారణలో నిందితుడు ప్రస్తుత కేసుతో పాటు పలు ఇంటి చోరీ కేసులకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. చోరీ చేసిన బంగారు ఆభరణాలను కరిగించి గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా విక్రయించడం లేదా ఫైనాన్స్ సంస్థల్లో కుదువ పెట్టి డబ్బు పొందడం చేసేవాడని, ఆ డబ్బును గోవా వంటి ప్రాంతాలకు వెళ్లి జూదం, విలాసవంతమైన జీవనం మరియు ఇతర వ్యసనాలకు ఖర్చు చేసేవాడని వెల్లడించాడు.

నిందితుడి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న ఆభరణాలు :స్వాధీనం చేసిన వస్తువుల్లో మొత్తం 5 కిలోల 700 గ్రాముల వెండి వస్తువులు మరియు 145 గ్రాముల (సుమారు 14 తులాలు 5 గ్రాములు) బంగారు ఆభరణాలు ఉన్నాయి. వెండి వస్తువుల్లో ప్లేట్లు, గ్లాసులు, దీపాలు, గిన్నెలు, పూజా సామగ్రి తదితరాలు ఉండగా, బంగారు ఆభరణాల్లో నెక్లెస్‌లు, చెవి దిద్దులు, గాజులు, గొలుసులు, ఉంగరాలు, హారాలు ఉన్నాయి.నిందితుడిని కామారెడ్డి, కాకినాడ, మేడిపల్లి పోలీస్ స్టేషన్ల దొంగతనం కేసులలో అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో హాజరుపరచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెపారు.దర్యాప్తులో నిందితుడు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన మొత్తం 32 ఆస్తి దొంగతనం కేసులల్లో ప్రమేయం ఉన్న హిస్టరీ షీటర్ అని తేలింది. ఇతనికి 11 మంది సహచర నేరస్తులతో సంబంధాలు ఉన్నట్లు కూడా పోలీసులు గుర్తించారు. గతంలో అనేకసార్లు అరెస్ట్ అయి జైలు శిక్ష అనుభవించినప్పటికి తిరిగి నేరాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది.నిందితుడిపై కరీంనగర్ జిల్లాలో 15 కేసులు, సైబరాబాద్ పరిధిలో 10 కేసులు, వరంగల్ జిల్లాలో 4 కేసులు, నిజామాబాద్ జిల్లాలో 1 కేసు, రామగుండం కమిషనరేట్ పరిధిలో 1 కేసు, సంగారెడ్డి జిల్లాలో 1 కేసు నమోదయ్యాయి. వీటిలో 23 రాత్రి దొంగతనం కేసులు, 6 సాధారణ దొంగతనం కేసులు, 2 గొలుసు లాక్కెళ్లిన కేసులు, 1 పగటి సమయంలో ఇంటి దొంగతనం కేసులు ఉన్నాయి. ఈ సందర్భంగాప్రజలకు పోలీసుల పలు సూచనలు:

- ఇళ్లను ఎక్కువకాలం తాళం వేసి వదిలి వెళ్తే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి.
- సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలు మరియు భద్రతా పరికరాలు ఏర్పాటు చేసుకోవాలి.
- అనుమానాస్పద వ్యక్తులు కాలనీల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
- బంగారం, నగదు వంటి విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలి.
- పొరుగువారితో సమన్వయం కలిగి పరస్పర పర్యవేక్షణ కొనసాగించాలి.




ఇట్టి కేసును అత్యంత సమర్థవంతంగా, చాకచక్యంగా ఛేధించిన కామారెడ్డి సబ్‌డివిజన్ డీఎస్పీ మధుసూదన్, కామారెడ్డి టౌన్ ఎస్‌హెచ్‌ఓ నరహరి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రామన్, ఎస్ఐ నాగరాజు, సీసీఎస్ ఎస్ఐ ఉస్మాన్, ఐటీ కోర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తో పాటు పోలీస్ సిబ్బంది రంగారావు, కమలాకర్, సంపత్, రాజు, గణపతి, రాజేందర్, రవి, శ్రీనివాస్, చేతన్, రాజ్ వీర్, లక్ష్మికాంత్ లను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐపీఎస్ అభినందించారు.